ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones . 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 17 సంచిక 129 | విజయవాడ నవంబరు 11, 1976 గురువారం | 8 పేజీలు 30 పైసలు

123384

కృత్రిమ సాధనాలతో జీవితం పొడిగింపు

డెన్వర్, నవంబర్ 10— కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఒక స్త్రీ జీవితాన్ని కొద్ది వారాలపాటైనా పొడిగించడానికి కృత్రిమ సాధనాలను వినియోగించి వార్టన్ ఎన్నో ప్రయత్నం చేస్తున్నారు. ఈ సాధనాలను తొలగిస్తే ఆమె వెంటనే మరణిస్తుంది.

తీవ్రంగా గాయపడిన ఈ స్త్రీ జీవించే అవకాశాలు లేకపోయినా, ఈమె గర్భంలో వున్న శిశువునైనా రక్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, కనీసం ఐదు వారాలు దాటితేకాని ఈ శిశువును ఈమె ప్రసవించలేదు కనుక అప్పటివరకైనా ఆమె ప్రాణాన్ని కాపాడడానికి వైద్యులు ప్రయత్నం చేస్తున్నారు.

గాంధీ మెమోరియల్

ఆంధ్రప్రదేశ్ పట్లపందెములు మరియు పశు ప్రదర్శనము

కృష్ణా జిల్లా దివితాలూకా చల్లపల్లిలో ఇసుకలో బండిలాగుడు, బండలాగుడు, పూటీలాగుడు, నాటుగు రాతి చక్రములబండి లాగుడు. కావున రైతు సోదరులెల్లరు పాల్గొన ప్రార్థన. ది. 15-2-77 నుండి ప్రారంభింపబడును.

నెక్కలపూడి.

వేములపల్లి నారాయణరావు.

ఉత్పాదకశక్తి ప్రాతిపదికగా కార్మికులకు ప్రోత్సాహ మిచ్చే చర్యలు: శ్రీమతి గాంధి సూచన

న్యూఢిల్లీ, నవంబర్ 10— నిర్దేశకమైన బోనస్‌పద్ధతికి బదులు కార్మికులకు ప్రోత్సాహకరంగా తగునదుపాయాలు కల్పించడం ద్వారా దీర్ఘకాలిక ప్రాతిపదికపై ఉత్పత్తి బహుమానాలను కుదుర్చుటనే విషయమై పరిశ్రమ వారులు ఆలోచించాలని నేడు ప్రధాని శ్రీమతి గాంధి సూచించారు.

ఉత్పాదక శక్తితో బోనస్‌ను ముడిపెట్టిన పక్షంలో పెరిగిన సామర్థ్యంవల్ల సమకూరే ఫలితాలలో న్యాయమైన వాటా కార్మికులకు లభించగలదని శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

జాతీయ, స్థానిక ఉత్పాదక మండలుల సంయుక్త ఆధ్వర్యాన ఉత్పత్తి వ్యవహారాల గురించి చర్చించడానికి ఇక్కడ ఏర్పాటుచేసిన జాతీయ సదస్సుకు ప్రారంభోత్సవంచేస్తూ, శ్రీమతి గాంధి ఇట్టి సలహా ఇచ్చారు.

నిర్మాణ, ఉత్పత్తి స్థాయిలలో పరిశ్రమల నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించే పథకానికి తాను విశేష ప్రాధాన్యమిస్తున్నానని, అది ఇరవై అంశాల కార్యక్రమంలో కూడా స్థానాన్ని పొందిందని, అది ఉత్పాదక శక్తి పెంపొందించడానికి దోహదం కాగలదని, అంతేకాకుండా మన ప్రజాస్వామ్యాన్ని ప్రగాఢం చేయగలదని కూడా తాను ఆశిస్తున్నానని శ్రీమతి గాంధి తెలిపారు.

అత్యయిక స్థితివల్ల సమకూరిన ప్రయోజనాలను సుస్థిరం చేసుకొనడంలో చేతులు కలపవలసిందిగా సమాజంలోని అన్ని వర్గాలకు శ్రీమతి గాంధి విజ్ఞప్తిచేశారు.

భవిష్యత్తులో మరింత పురోగతిని సాధించడానికి మన దక్షతను కుంటుపరచే విధంగా గతంలో చేసిన నిర్ణయాలను వక్కదిద్దుకోవడం అవసరమని ప్రధాని సూచించారు.

శ్రీమతిగాంధి ఇంకా ఇలాఅన్నారు :— "బోనస్ ప్రాతిపదికను మార్చివేసి, దాన్ని ఉత్పాదకశక్తిలో ముడిపెట్టడానికి సాహసం అవసరం. కార్మికులలో పెక్కు తరగతులవారికి ఈ నిర్ణయం గిట్టదని మాకు తెలుసు, అట్టివారిని పురికొల్పే ప్రబుద్ధులకు కూడా కొరతవుండదు. ఏమైనప్పటికీ, మౌలికంగా నిర్దేశకమైన పరిస్థితిని మనము మార్చకపోతే, భవిష్యత్తులో మన్నధిక్కి చిక్కులు తెచ్చిపెట్టుకోగలమని మేము గుర్తించాము."

భవిష్యత్తును అధికతర సామర్థ్యం ద్వారా, సామూహికపు పొదుపు పెంచుకొనడం ద్వారా మాత్రమే నిర్మించుకొనడం సాధ్యమన్న విషయాన్ని సక్రమ రీతిని వివరించి, నచ్చచెప్పడంతో కార్మికులు దాన్ని గుర్తించేటట్టు చేయగలమని తాను

(మిగతా 4 వ పేజీలో)

లోకరీతులు

"సిగరెట్లు మానేయాలన పళ్ళు జివ్వుమన్నప్పుడల్లా బిస్కట్లు నములుతున్నా గురూ!"

"మంచిదే గాని, కడుపు నొప్పి రాకుండా చూసుకో!"

రాజ్యాంగ సవరణ బిల్లులోని మొత్తం 59 క్లాజులకు రాజ్యసభ ఆమోదం

—తృతీయ పఠనం నేడు ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 10—రాజ్యాంగం 44 వ సవరణ బిల్లులోని మొత్తం 59 క్లాజులకు, ఎట్టి సవరణ లేకుండా రాజ్యసభ నేడు ఆమోదించింది.

అంతకు ముందు సభ్యులు ప్రవేశపెట్టిన సవరణలను ఉపసంహరించుకోవడమో, సభ త్రోసివుచ్చడమో జరిగింది.

దీనితో బిల్లుపై చర్చలో ద్వితీయ ఘట్టం ముగిసింది. తృతీయ పఠనం రేపు ప్రారంభమౌతుంది.

ఎనిమిది క్లాజులపై ఓటింగ్ జరగాలని ప్రతిపక్షాలు కోరాయి. ఆ క్లాజులను అత్యధిక మెజారిటీతో సభ ఆమోదించింది. మిగిలిన క్లాజులన్నింటిని సభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

ప్రతిపక్షాలు ఓటింగ్ జరపాలని కోరిన క్లాజులలో జాతివ్యతిరేక కార్యకలాపాలకు, రాష్ట్రాలలోశాంతిభద్రతలు తీవ్రంగా భగ్నమైన సందర్భాలలో కేంద్రం సైన్యం పంపడానికి సంబంధించిన క్లాజులుకూడా వున్నాయి.

శ్రీ గోఖలే వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 10 — ఈ నెల మూడవ వారంలో గౌహాతిలో జరుగనున్న ఎ.ఐ.సి.సి. సమావేశాలలో రాజ్యాంగ సవ

(మిగతా 4వ పేజీలో)

గవర్నరు కృష్ణాజిల్లా పర్యటన రద్దు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు10—రాష్ట్రగవర్నరు ఈ నెల 11, 12 తేదీలలో కృష్ణా జిల్లాలో జరపవలసిన పర్యటన రద్దయింది.

పతంజలి మహాభాష్యానికి తెలుగు అనువాదం ప్రచురణకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10— పాణిని వ్రాసిన సంస్కృత వ్యాకరణానికి, వ్యాఖ్యానంగా పతంజలి వ్రాసిన "మహాభాష్యం" తెలుగు అనువాదాన్ని ప్రచురించే కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగు అకాడమీ చేపట్టింది.

మహాభాష్యానికి తెలుగులోనేకాక, మరే ప్రాంతీయ భాషలోకూడా అనువాదాలు ఇంతవరకు వెలువడలేదు. మహాభాష్యాన్ని తెలుగులోకి అనువదించిన వ్యక్తి సింహావలానికి చెందిన శ్రీ కరి రామానుజాచార్యులు అనే 75 సంవత్సరాల వయస్సుగల వృద్ధ పండితుడు. దానికాపీరైట్ అకాడమీ కొనుగోలుచేసిందని అకాడమీ డైరెక్టర్ శ్రీఎస్. వెంకటస్వామి నేడొక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

ఈ తెలుగు అనువాదానికి "మహాభాష్య విశదార్థము" అని నామకరణం చేయడం జరిగిందని, ప్రస్తుతం అచ్చులో వున్న ఈ గ్రంథం ఆరుమాసాలలో పూర్తవుతుందని ఆయన అన్నారు.

భాషా స్వరూపం, వాక్యనిర్మాణం, అర్థం, భాషాతత్వాన్ని తెలుపుటకు భర్తృహరి (శతకకారుడు భర్తృహరికాదు) వ్రాసిన "వాక్యపదీయం" గ్రంథంరెండవ సంపుటాన్ని అచ్చువేసే కార్యక్రమం కూడా అకాడమీ చేపట్టింది. తృతీయ కాండ అయిన "పదకాండ" ఇందులో పూర్తిగా వుంటుంది. 1974 లో అకాడమీ ప్రచురించిన వాక్యపదీయం మొదటి సంపుటంలో బ్రహ్మకాండ, వాక్యకాండ వున్నాయి.

ఈ రెండవ సంపుటానికి శ్రీయుతులు పేరి సూర్యనారాయణశాస్త్రి, కరి రామానుజాచార్యులు, పుల్లెల శ్రీరామచంద్రుడు, అప్పా సోమేశ్వరరావులు సంపాదకత్వం వహించగా, ప్రొఫెసర్ జి. జె. సోమయాజులు పరిష్కర్తగా వ్యవహరించినట్టు ఆయన పేర్కొన్నారు.

ఈ రెండు గ్రంథాలు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కొత్తపల్లి వీరభద్రరావు పర్యవేక్షణలో అచ్చవుతున్నాయని ఆయన చెప్పారు.

ఆహారధాన్యోత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ విజయాలు

—మంత్రి శ్రీ చొక్కారావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10—అయిదవ పంచవర్ష ప్రణాళికాంతానికి సాధించవలసిన ఆహార ధాన్యాల లక్ష్యాన్ని మొదటి సంవత్సరంలోనే మన రాష్ట్రం సాధించిందని వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ 20వ వార్షికోత్సవాలలో రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ చొక్కారావు రైతులకిచ్చిన సందేశంలో ఈ అంశం పేర్కొన్నారు.

ఇంకా గత 20 సంవత్సరాల వ్యవసాయ ప్రగతిని శ్రీ చొక్కారావు వివరిస్తూ మన రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి రెండింతలైందని అన్నారు.

1956 లో 59.16 లక్షల టన్నుల ఉత్పత్తి వుంటే, 1975-76 నాటికి 94.72 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించినట్టు ఆయన చెప్పారు.

వాణిజ్య పంటలు

వాణిజ్య పంటలైన మిరప, పొగాకు,

(మిగతా 2 వ పేజీలో)

ఈ నెల 16 నుంచి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10— ఈ నెల 16 వ తేదీ మంగళవారంనుంచి అసెంబ్లీ ఎనిమిదవ సమావేశాలు ప్రారంభమవుతాయి.

అసెంబ్లీ ఉదయం 8-30 నుంచి 1-30 వరకు, మధ్యాహ్నం 4 నుంచి 7 గంటల వరకు సమావేశమవుతుంది.

ఆంధ్రప్రదేశ్ అవతరణ వేడుకలు మరియు సహకార వారోత్సవముల సందర్భంగా

ది. 12-11-76 నుండి ది. 20-11-76 వరకు

(సెలవు రోజులు మినహా)

అన్ని ఆప్ కో ఫ్యాబ్రిక్స్ విక్రయశాలలలో

10% స్పెషల్ రిబేటు ఇవ్వబడును.

APSHWCSL

ఆప్‌కో ఫ్యాబ్రిక్స్

నాణ్యమైన, నాణ్యతలు, మంచి రకమైన డిజైన్లు, ఆకర్షణీయమైన రంగులతో, సరసమైన ధరలకు ప్రచారంగాంచినవి.

అన్ని రకములు చేనేత వస్త్రములు ఆంధ్రప్రదేశ్ అంతటా హైదరాబాదు నందు ఇతర పెద్ద పట్టణాలలో గల మా అన్ని ఆప్ కో ఫ్యాబ్రిక్స్ వస్త్ర విక్రయశాలలో లభించును.

మీకు దగ్గరలోగల ఆప్ కో ఫ్యాబ్రిక్స్ వస్త్ర విక్రయశాలకు దయచేయండి.

ఎస్. ధర్మారావు, బి. ఏ. ఎస్., స్పెషల్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ హోండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటి లి., హైదరాబాద్.

దేవుడికీ, దేవుడు సృష్టించిన మనిషికీ, ఆ మనిషి లోని ఆత్మకీ నడుమ చెలరేగిన సంఘర్షణల రూపమే.....

కృష్ణ సమర్పించు శ్రీ విజయకృష్ణా మూవీస్

దేవుడే గెలిచాడు కలర్

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: విజయనిర్మల

నిర్మాత: రఘునాథ్ B.A. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రమానంద

నవంబరు 26 విడుదల!

సంగీతం: రమేష్ నాయుడు ఫొటోగ్రఫీ: పుష్పాలగోపికృష్ణ - మాటలు: అప్పలాచార్య ఆర్ట్: హేమచంద్రన్ కూర్పు: వి. జగదీష్ ఆంధ్ర: తారకరామ రీడెడ్. నవభారత్ నైజాం: విజయాసురేష్

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

శ్రీ యూ సూచన

ఇండియాలో వ్యవసాయం ఎప్పుడూ వర్షాధీనమే. వర్షాలు సకాలంలో చాలినంతగా కురిస్తే ఏడాది సుభిక్షం. వర్షాలు కురవకపోతే ఏడాది దుర్భిక్షం. మొత్తంపై మన ఆహార ధాన్యోత్పత్తి ఎప్పుడూ అనిశ్చితంగానే వుంటున్నది. ఈ కారణంవల్ల గడ్డు కాలంలో ఆదుకొనడానికిగాను దేశంలో నేకరణ ద్వారాగాని, విదేశాలనుంచి దిగుమతుల ద్వారాగాని తగినంతగా ఆహార ధాన్యాలను నిల్వచేసుకోవాలన్నది చిరకాలంగా మన కోర్కె.

కొన్ని దశాబ్దాల తర్వాత ఈ కోర్కె ఇన్నాళ్ళకు ఇప్పుడు నెరవేరింది. అయితే, ఈ కోర్కె ఆశించిన దానికంటె అధికంగా నెరవేరింది. ఇప్పుడు మన దేశంలో ఆహార ధాన్యాల నిల్వలు 170 లక్షల టన్నులస్థాయిని చేరుకున్నాయి. క్రింద ఏడాది పంటలు పుష్కలంగా పండడంవల్లనేకాక, రాష్ట్ర ప్రభుత్వాలు అతి సమర్థంగా పనిచేసి లక్ష్యాలను మించి ధాన్యనేకరణ జరపడంవల్ల కూడా ఇంత గరిష్ఠస్థాయిలో నిల్వలు పోగుపడ్డాయి. దీనికితోడు వచ్చేఖరీఫ్ పంటనుంచి కూడా నేకరణ జరిగినప్పుడు ఈ నిల్వలు మరింతగా పెరుగుతాయి

ఏర్పడినా అతి అయినప్పుడు సమస్యగా పరిణమించక తప్పదు. ఇంత భారీనిల్వలను ఏవిధంగా వినియోగించడమన్నది ఇప్పుడు భారత ప్రభుత్వాన్ని, ఆర్థికవేత్తలను ఆందోళన పడుతున్న సమస్య. ఈ నిల్వల నిమిత్తం ప్రభుత్వం రెండు వేల కోట్ల మేరకు నగదు వ్యయం చేయవలసి వచ్చింది. ఇది ఇన్‌ఫ్లేషన్‌కు, ధరల పెరుగుదలకు కారణమౌతున్నది. మరొకవంక ఇంత భారీగా నిల్వచేయడానికి తగినవసతులు లేకపోవడం, నిల్వలను చెడిపోకుండా కాపాడడం మరొక సమస్య. అన్నిటి కంటె ముఖ్య సమస్య ఈ నిల్వలు ఎవరికీ ఉపయోగపడకుండా వుండిపోవడం.

వీటిని మార్కెట్‌లోకి విడుదలచేస్తే ధరలు పడిపోవడం, భవిష్యత్తులో ఆహార ధాన్యాల ఉత్పత్తిని దెబ్బతీయడం తప్పదు. అందువల్ల ప్రభుత్వం ఇందుకు ఇష్టపడడం లేదు. ఇంతకంటె ఈ నిల్వలలో కొంత భాగాన్ని ఎగుమతి చేయడం మంచిదని, దానివల్ల మనకు విదేశీ మారకపు ద్రవ్యం కూడా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తున్నట్టు కనిపిస్తున్నది.

కాని, ఇంతకంటె కూడా ఉత్తమ సూచనను రిజర్వ్ బ్యాంకి మాజీ గవర్నరు, కాశ్మీర్ ప్రస్తుతపు గవర్నరు శ్రీ ఎల్. కె. యూ చేస్తున్నారు. నిజానికి ఇప్పుడు ప్రభుత్వం వద్ద పోగుపడిన 170 లక్షల టన్నుల ఆహార ధాన్యాల నిల్వలు మనకు ఎక్కువ కాదు. ఒక ప్రక్కన ఈ నిల్వలు గోదాంలలో మూలుగుతుండగా, మరొక ప్రక్కన కోట్లాది ప్రజలు చాలినంత ఆహారాన్ని కొనుగోలు చేయలేనంత దారిద్ర్యంలో క్రుంగుతున్నారు. అటువంటి వారికి గ్రామ ప్రాంతాలలో చిన్న నీటివనరులు, రోడ్లు మొదలైన వాటి నిర్మాణపు ప్రాజెక్టులలో పనులు కల్పించి, ధాన్యాల రూపంలో కూలిని చెల్లించడం మంచిదని శ్రీ యూ సూచన.

ఇది ప్రభుత్వం తప్పక పరిశీలించదగిన ఉత్తమ సూచన. దీన్ని అమలుచేస్తే శాశ్వత ప్రయోజనకారులైన అభివృద్ధి పనులకు వెచ్చించవలసిన ధనంలో కొంత కలిసివస్తుంది. ధాన్యం రూపంలో కూలిని చెల్లించడంవల్ల ఇన్‌ఫ్లేషన్ ప్రమాదం వుండదు. నిల్వల సమస్యకూడా పరిష్కారమవుతుంది. ఎందరికో జీవనోపాధిని కల్పించినట్టు అవుతుంది ధాన్య రూపంలోనే కాక, ఇతర అవసర వస్తువుల రూపంలో కూడా కూలిని చెల్లించవచ్చునని, వాటిని దిగుమతులద్వారా సేకరించవచ్చునని కూడా శ్రీ యూ సూచిస్తున్నారు. ధాన్యం నిల్వల సమస్యను పరిష్కరించడంలో పాటు మరెన్నో విధాలుగా ప్రయోజనకరమైన ఈ సూచనను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలించగలదనే ఆశించవచ్చు.

నీతి సలహాలు

ఏమంటే బాధపడతారో అదే జగతావారు దానిని పేరు పెట్టేపారు

—పి ప

ఫ్రాన్సుతో ఫ్రాన్సు ప్రతినిధి రహస్య చర్చలు

అణుశక్తి కర్మాగారం స్థాపన సమస్యపై

ఇస్లామాబాద్, నవంబర్ 10—అణుశక్తి వినియోగానికి తోడదానికి ఉపకరించే ఒక యంత్రాగారాన్ని 165కోట్ల డాలర్లఖర్చుతో ఫ్రాన్సునుంచి కొనడానికై పాకిస్తాన్ చేస్తున్నప్రయత్నాలలో భాగంగా ఫ్రాన్సు అధ్యక్షుని ప్రత్యేక దూత ఒకరు రహస్యంగా ఇక్కడకు వచ్చి చర్చలు జరిపి వెళ్లారు.

ఈ యంత్రాగారాన్ని నెలకొల్పితే అణ్వస్త్రాలను ఉత్పత్తి చేసే శక్తి పాకిస్తాన్‌కు సమకూరగలదని తెలుస్తున్నది.

ఉర్దూ దిన పత్రిక ముసాఫత్ ఈ విషయం వెల్లడించింది. ఈ ప్రత్యేక ప్రతినిధి ప్రధాని భుట్టోను కలుసుకున్నారని, ఈ యంత్రాగారాన్ని విక్రయించడానికి ఫ్రాన్సు సంసిద్ధంగా వున్నదని పునరుద్ఘాటించారని పేర్కొన్నది.

ఈ రహస్యదూత ఆదివారం పారిస్ తిరిగి వెళ్ళారని, పాకిస్తాన్ రక్షణ, విదేశాంగ శాఖల స్టేట్ మంత్రి అజీజ్ అహమ్మద్ కూడా అదే రోజున పారిస్ వెళ్ళారని తెలుస్తున్నది.

చొక్కారావు ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ఆమోదము ఉత్పత్తిలో దేశంలోకెల్లా మన రాష్ట్రానికే అగ్రస్థానమనికూడా శ్రీ చొక్కారావు వివరించారు.

1973-74 లోనే 5.40 లక్షల బేళ్ళ ప్రత్తి దిగుబడిని సాధించామని, ఇప్పుడు జోన్న ఎకరా దిగుబడులు రెట్టింపు అయ్యాయని, చెరకు ఉత్పత్తి 80 శాతం పెరిగిందని ఆయన పేర్కొన్నారు.

ఆహార ధాన్యాలలోనే కాకుండా, పండ్ల ఉత్పత్తిలో కూడా దేశంలో మన రాష్ట్రం రెండవ స్థానం అక్రమించిందని ఆయన అన్నారు.

అనాబ్-ఇ-షాహీ ద్రాక్ష ఉత్పత్తిలో దేశంలో అగ్రస్థానం మనదేనని ఆయన అన్నారు.

ఇంకా అధిక వ్యవసాయోత్పత్తికి చేయూతగా నీటినిసరియైన పద్ధతిలోరైతులు వినియోగించుకోవలసిన అవశ్యకత నేడు ఎంతో వుందని కూడా ఆయన హెచ్చరించారు.

ఈ శాఖలో ఇరిగేషన్‌శాఖ-వ్యవసాయ శాఖ కార్యక్రమాలను సమన్వయ పరచుకొనవలసిన అగత్యం ఎంతో వుందనికూడా ఆయన పేర్కొన్నారు.

మన రాష్ట్రంలో నేద్యం చేసే భూమిలో 31 శాతం భూమికి మాత్రమే నీటి వసతి వుందని, మిగతా భూమిలో వ్యవసాయం వర్షపాతం మీద ఆధారపడి వున్నందున, నీటి పారుదల వసతి సాధ్యమైనంతఎక్కువ చేయవలసిన అవసరం వుందని ఆయన పేర్కొన్నారు.

రైతులోకంలోగల అనేక వుందివెసుకబడిన వారికి, బలహీన వర్గాలవారికి అధునిక వ్యవసాయ పద్ధతులు అనుభవించడానికి తగిన ఆర్థిక, సాంకేతిక సహాయం గ్రామీణ బ్యాంకులద్వారా, వ్యవసాయశాఖ నిధులనుంచి బుజాల రూపేణా అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్టు కూడా శ్రీ చొక్కారావు పేర్కొన్నారు.

విశాఖ జిల్లాలో జరుగుతున్న గిరిజనాభ్యుదయ కృషి

విశాఖ జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఒక ప్రత్యేక సంస్థను ప్రభుత్వం ఈ సంవత్సరం స్థాపించింది. శ్రీకాకుళం జిల్లాలో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చాలాకాలంక్రిందటే అటువంటి ప్రత్యేకసంస్థ నెలకొల్పినా, ఎనిమిది గిరిజన సమితులు కలిగిన విశాఖ జిల్లాలో అటువంటి గిరిజనాభివృద్ధిసంస్థ నిన్నటివరకు లేదు. గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన కార్పొరేషన్ వారు ఈ కార్యక్రమాలను అమలుపరుస్తూవుండేవారు. 1960 సంవత్సరం సొసయిటీల చట్టం క్రింద విశాఖ జిల్లాలో కూడా "సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ" (ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంటు ఏజన్సీ) అనే పేరున ఒక సంస్థను స్థాపించారు. ఈ సంస్థ ఒక ప్రాజెక్టు ఆఫీసర్ ఆధ్వర్యాన 1975 డిసెంబర్ 4 నుంచి పని ప్రారంభించింది. గిరిజనాభివృద్ధి సంస్థల కార్యాలయాలు గిరిజన ప్రాంతాలలోనే వుండాలనే ప్రభుత్వం కొత్త అభిప్రాయం ప్రకారం ఈసంస్థ కార్యాలయాన్ని విశాఖపట్నం నుంచి గిరిజన ప్రాంతం అయిన పాడేరుకు 1976 జూన్ 15 న తరలించడమైంది.

విశాఖ జిల్లా జనాభాలో 25 శాతం గిరిజనులు, 6,167 చదరపు కిలోమీటర్ల వైశాల్యం కలిగి వున్న గిరిజన ప్రాంతంలో 3,30,152 జనాభా కలిగి వుంది. ఈ జనాభా 142 గిరిజనగ్రామాలలో విస్తరించి వున్నారు. జిల్లాలో వున్న మొత్తం 25 పంచాయితీ సమితులలోను ఎనిమిది గిరిజన సమితులుగా వున్నాయి. వాటిపేర్లు, 1. పాడేరు. 2.అరకు 3. అనంతగిరి, 4. చింతపల్లి, 5. గంగరాజుమడుగుల. 6. పెద్దబయలు. 7. ముంచింగి పుట్టు, 8. రొయ్యూరు.

ఈసంస్థరాకముందు ఇక్కడ "డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్‌ఫేర్ బోర్డు" అనే సంస్థ వుండేది. దాన్ని ప్రస్తుతం కొత్తసంస్థతో విలీనంచేశారు. ప్రస్తుతం ఈ సంస్థ ఆధ్వర్యాన జిల్లాలో 45 అశ్రమ పాఠశాలలు, 19 గిరిజన బాలుర వసతి గృహములు, 4 గిరిజన బాలికల వసతి గృహములు, అనకాపల్లిలో ఒక విముక్తిజాతుల బాలుర వసతి గృహం నడుపబడుతున్నాయి. గిరిజనబాలబాలికలకు ఉచితభోజన వసతి, విద్యా సౌకర్యాలు, ఉచితంగా వస్త్రాలు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు మొదలైనవి సమకూర్చబడుతున్నాయి. ఇదికాక, గిరిజనాభివృద్ధిసంస్థ ఉద్యోగులు పాడేరులో నివాసంవుండాలికనుక వారికి వసతి గృహాలు నిర్మించడానికి రూ 3 10,000 మంజూరు చేశారు.దీనితో ప్రస్తుతానికి 26 గృహాలు నిర్మిస్తారు. పాడేరులో స్థాపించిన సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో అనుగురు గిరిజనులకు ఉద్యోగాలుకూడా ఇచ్చారు.

ఈకొత్తసంస్థ తన కార్యకలాపాలను సాగించడానికి మొదటి సంవత్సరం 60 లక్షల రూపాయల వ్యయానికి వివిధ అభివృద్ధి పథకాలను రూపొందించారు. ఈ పథకాలు ఈ క్రింది విధంగా వున్నాయి :

1. వ్యవసాయానికి రు. 13 లక్షలు, 2. విద్యాభివృద్ధికి రు. 12.60 లక్షలు. 3. చిన్న నీటి వనరులకు రు. 11.27 లక్షలు. 4. గిరిజన ప్రాంతాలలో కాఫీ తోటలు పెంచడానికి రు. 5 లక్షలు. 5. పశుగణాభివృద్ధికి రు. 4.23 లక్షలు. 6. పరిశ్రమల అభివృద్ధికి రు. 4.23 లక్షలు. 7. సహకార సంఘాలు నెలకొల్పడానికి రు. 3.95 లక్షలు. 8. రోడ్ల నిర్మాణానికి రు. 2.78 లక్షలు. 9. ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు రు. 3.34 లక్షలు.

గిరిజన ప్రాంతాలలో "పోడు" వ్యవసాయం చేసేగిరిజనులు ఎక్కువ. ఈ పోడు వ్యవసాయానికి అలవాటుపడిన గిరిజనులు 50 శాతానికి పైగా వుంటారని అంచనా వేయబడింది. పోడు వ్యవసాయంలో అడవులు తగలపెట్టడం వల్ల, భూసారం తగ్గుతేకాక, అడవులు నశించడం వల్ల వర్షాధారమైన వ్యవసాయం కూడా నశించే అవకాశం వుంది. కనుక గిరిజనులను పోడు వ్యవసాయంనుంచి మరల్చడానికి ఈ సంస్థ సర్వవిధాలా కృషిచేస్తున్నది. గిరిజనులు వ్యవసాయానికి యోగ్యమైన భూములు ఇచ్చి, వ్యవసాయానికి కావలసిన దుక్కిటెద్దులు, మేలురకం విత్తనాలు, రసాయనిక ఎరువులు, వ్యవసాయ పనిముట్లుకూడా ఈ సంస్థ గిరిజనులకుఅందచేస్తున్నది. వీటి ఖరీదులో సగభాగం అప్పుగాను. మిగతా సగభాగం సబ్సిడీగాను ఇవ్వడానికి ప్రభుత్వం ఒక పథకం రూపొందించింది. వ్యవసాయేతర రంగాలలోవున్న గిరిజనులకు కూడా వారివారి వృత్తుల అభివృద్ధికి కావలసినపనిముట్లు, అప్పులు ఈ సంస్థ చురుగాను చేస్తున్నది.

ఈసంస్థ అప్పుడే ప్రాజెక్టు ప్రాంతంలో వున్న దాదాపు 60 వేల కుటుంబాలలో 10 వేల కుటుంబాల వారికి రూ. 27,74,681 లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

గిరిజన ప్రాంతాలలో అసంఖ్యాకమైన కొండవాగులు ప్రవహిస్తున్నా, మంచినీటి, సాగునీటి సౌకర్యం లేదు. దిగువ నీటివనరులు, బలమైన విద్యుత్ కేంద్రములు లేవు. తాటిపూడి మంచినీటి పథకమునకు అంతరాయం కలుగకుండునే ఉద్దేశంతో ఈప్రాంతంలో పెద్దపెద్ద నీటి పారుదల ప్రాజెక్టులు కట్టడం నిషేధింపబడింది. అయినా, కొండవాగులకు చిన్నచిన్న కట్టడాలు కట్టి గిరిజనులు తమ భూములకు నీటి వసతులు కల్పించుకొంటూ వుంటారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వం 25 చిన్న నీటి వనరుల అభివృద్ధికి ఇంతవరకు రూ.2,75,820లు మంజూరు చేసింది. దీనివలన 614 ఎకరాల భూమికి నీటి సరఫరా అవుతుంది. ఇదికాక, ఈ సంవత్సరం రూ. 11లక్షల వ్యయంతో మరొక 2,200 ఎకరాల భూమి సాగుకు కొన్ని పథకాలు చేపట్టడానికి నిర్ణయించబడింది.

గిరిజన ప్రాంతాలలోపాలఉత్పత్తి చాలాతక్కువ. పాల ఉత్పత్తినిపెంచడానికి కొన్నిపథకాలు చేపట్టబడ్డాయి రూ.1000లు ఖరీదుగల 150జెర్సీ ఆవులు, 151 గొడుగేదెలను గిరిజనస్త్రీలకు ఉచితంగా ఇవ్వడానికినిర్ణయించబడింది. వీరు సరఫరాచేసేపాలను నిలువ చేయడానికి అరకు, పాడేరు, చింతపల్లి గ్రామాలలో పాలశీతల కేంద్రాలను నెలకొల్పడానికి ట్రైబా సర్దుబాటుచేయబడింది. అప్పటికే ఈ పథకం క్రింద 173 మంది గిరిజన స్త్రీలకు రూ. 1,73,000 ఖరీదు చేసే 173 పాడి గేదలు సరఫరా చేయడం జరిగింది. వీరిలో వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన ఇద్దరు గిరిజన స్త్రీలు కూడా వున్నారు. మిగతా స్త్రీలందరు భూవసతి ఏమీ లేనివారు. ఇదికాక 15 మంది గిరిజన స్త్రీలకు రూ. 5,265లు ఖర్చులో 15 కుట్టు మిషనులు సరఫరా చేయబడ్డాయి.

ఇంకా గిరిజనులకు కుటీర పరిశ్రమలు నెలకొల్పడానికి, పండులు, గొర్రెలు, కోళ్ళు పెంచుకోడానికి ఈ సంస్థ ఆర్థిక సహాయం చేస్తున్నది. ప్రస్తుతం ఈ సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్‌గా శ్రీ టి. గోపాలరావు వుండి కార్యక్రమాలు పటిష్ఠంగా నిర్వహిస్తున్నారు.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, విశాఖపట్నం.

విధి నిర్వహణలో ప్రాణి కేయుడి పాట్లు

అలనాడు శాకటికుడనుట "కలియుగంలో తాను పొందే గౌరవానికి సంతోషించినవాడు, మెప్పులేని పనిచేసేవాడు, అందరినీ వెలుగులోకి తెస్తూ తానుమాత్రం అజ్ఞాతంగా వుండేవాడు ఎవరి నీ సూత మహాత్మునిని వృచ్ఛించి వుంటే "ప్రాణికేయుడు" అని తడుముకోకుండా చెప్పి వుండేవాడని నా నమ్మకం. పని పాటూ లేకుండా అక్షరాలకో చెవాడ్డ ప్రశ్నలు కుప్పించిన ముసలి ప్రాణి దురదృష్టంకొద్దీ ఆతగాలేదుగాని, ప్రాణికేయులు కాపగ్రస్తులని చెప్పి వారి కాన వృత్తాంతాన్నికూడా వివరించి వుండేవాడు మహర్షి. ఏమో, కాలవిహంగనోపాయాన్నికూడా వెల్లడించేవాడేమో!

చుట్టు ప్రక్కల కొన్ని వూళ్ళలో భావి భారత పౌరులను తీర్చిదిద్దే పాఠశాలలు పనుపుల పాకలలోను, పిల్ల దాపళ్ళలోను జరుగుతున్నాయని విని, ఆ వైనం చూడడానికి ఉదయమే బయలుదేరబోతున్నాను. ఇరవలో వచ్చాను నాయకరావుగారు. అసదిన కాబట్టి.

"ఎక్కడకు బయల్దేరుతున్నారు? మీ గురించే వచ్చాను" అన్నారు.

శర్మగారు పోయారట.

దిమ్మెరపోయాను. సమ్మశక్యం కాలేదు. మొన్న సాయంత్రమేగదా స్వాతంత్ర్యయోధునిగా తనకు రావలసిన పెన్షను ఇంకా కాంక్షదుకాలేదని. నాయకరావుగారివల్ల పని అవుతుందిగానీ అయన అడిగినా పెత్తవిని చెబుతున్నారని. నా ముందు వాపోయింది శర్మగారు.

"ఎప్పుడూ ఏమైంది?" తేరుకుని అడిగాను.

"రాత్రి గుండెపోటు వచ్చి పట్నంలో పోయాడట. మధ్యాహ్నానికి ఇక్కడకు తెస్తారు, అదిగదే....."

శర్మగారే నా శ్రద్ధముందు మెసిలారు. నాయకరావుగారు హెచ్చరించారు.

"ఏమిటలా చూస్తారు? వింటున్నారా? ముఖ్యంగా నేను వచ్చింది—సాయంత్రం టౌన్‌హాల్లో సంతాపసభ చెప్తున్నాం ఆరింటికల్లా మీరు రావాలి."

అలాగేనన్నాను.

"మీటింగు తొమ్మిదింటికల్లా మొదలయేలా చూస్తాను. మీరు టైం సరిపోతుందా?"

టైము సరిపోయేలా మీటింగు వార్త రేపు పేపర్లో రావడానికి!

వొచ్చేస్తానన్నాను.

నా దిగ్భ్రాంతి నాయకరావు గ్రహించినట్టు వుంది వేసేంది. అయినా, ఎంత దుర్వార్తలో అయినా నేను పాత్రికేయుణ్ణి. నాయకరావుగారు నాయకరావుగానే వుండటానికి నా అవసరం ఎంతైనా వుంది.

"సారీ, మీకు పని చెయ్యగూడదూ, లోపు స్వాతంత్ర్యం చచ్చిపుంటుంది. ఈ పూటే నా పేర సంతాప ప్రకటన ఇద్దాం. మీటింగుని రేపు పంపవచ్చు."

"అంత్యక్రియలరేపన్నా ఏర్పాట్లు చేస్తున్నారా"

నాయకరావుగారు చిరాకుపడ్డారు.

"అవి వాళ్ళబాధ్య వున్నదుగదా. వారు పోతే మనకేం? జండాలు ఇస్తాం...సరే ఇక వస్తా. మీటింగుకు ఏర్పాట్లు మీవాళ్ళు.

వెళ్ళండి వాళ్ళకు కబురు పంపండి. ప్రెస్ నోట్ మెంటు రాసుకుంటూనా."

కంగారు పడ్డాను. నాయకరావుగారు చెప్పింది రాసుకుంటూ వచ్చే అలవాటులో కొన్ని వున్నాయి. భారతదేశానికి ఒక్కోసారి 1950 లోను, మరోసారి 1946 లోను స్వాతంత్ర్యం వచ్చివుండవచ్చు.

ఆంధ్రదేశ జనాభా సుమారుమీద్దట్టి నాలుగు కోట్లు, 40 కోట్లు అవుతుంటుంది. ప్రస్తుతం శర్మగారు గోపలేగారి సమకాలీనులు, కావచ్చు. సిపాయీల తిరుగుబాటులో పాల్గొని వుండవచ్చు. అంతర్జాతీయంగా సేవచేసి వుండవచ్చు.

ఆ క్రమం మీద అక్షరలేదన్నాను.

"సరే వస్తా. మన బోటు వాడికో పచ్చు...సాయంత్రం మర్చిపోకండి" శర్మగారి గురించే ఆలోచిస్తున్న నేను అదర్శదాటు రావడం గమనించలేదు.

ఇటీవల అదర్శదాటు మెచ్చుకోదగినదని చేశారు కులాంతర వివాహం చేసుకుని. మనస్ఫూర్తిగా అభినందించాను. వాని, ఆతడు వచ్చింది నా అభినందనలు అందుకొనడానికి మాత్రమే గాదు. అప్పటికే అతని పెళ్ళని నేను "వెలుగులోకి" తేలేదని ఫీలైనట్టు తోచింది.

"మీదాన్ని పట్టన్నా వినడంలేదండీ. అభినందన సభ రేపు చెయ్యకూడదని పట్టుబడుతున్నారు. ఏమో వాళ్ళ సంతోషంకోసం... మీ ఇంకా ఏమన్నా ప్రోగ్రాంలు పెట్టుకుంటారేమోనని....."

అతని మాటలగారేదో ఉద్యోగం ఇప్పిస్తున్నారట. ఆ పనిమీద రేపు రాత్రే బయల్దేరి వెళ్ళాలట—పాపం.

ఆలోచనలో పడ్డాను. ఏది ముఖ్యం? నాయకరావు గారిని. అనర్గళదాటుడు చిన్నబుచ్చుకుంటూ వుండడమూ పాఠకులను చూసి ఎవరి మెప్పూ పొందని రచనను చేయడమూ

—శ్రీ ఎం.వి.ఆర్. శాస్త్రి.

చిత్రసీమ

'ఒక దీపం వెలిగింది'—సమీక్ష

[illegible] చిత్రంలోని ముఖ్య లక్షణం. [illegible] మంచివారు రామాపురం హైస్కూల్ హెడ్ మాస్టర్ పరంధామయ్య. ఆయనకు ఒక రాయబారి. [illegible] పొందినందున లేమి కారణమ [illegible] ధాన్యాన్ని [illegible] పనే చెబుతుంటాడు.

రాజు దొర్లాడు. [illegible] లేకపోవడం [illegible] పున్నాయి. దీనివలన [illegible] రాజు [illegible] వంతం చేయబోగా, అది మానేసి పరంధామయ్య కొడుకు ఇంట్లో నుంచి వెళ్ళిపోవడానికి, పరాయివాడు కొంటిన రాజు ప్రవేశానికి కోసం ఎదురు చూస్తూ వుంటాడు.

గోపాల్ అనే రైతు నిస్సహాయుడు. దాన్యంతీసుకుని పరంధామయ్య చెప్పే చెప్పులను, [illegible] నిమయంలో [illegible] గోపాలు [illegible] పట్టుకొని వెళ్ళాడు. పరంధామయ్య, గోపాల్ అప్పుకి పెడతారు. పొంగల మీద రాయబారి రాజు [illegible]

"ఒక దీపం వెలిగింది"లో జగ్గయ్య, చంద్రకళ, రంగనాథ్

లేలుచుంది. గొడవలు పెట్టి [illegible] గొడవలు మరిపిస్తాడు. దాన్యలక్ష్మి అదాస్యురాలయింది.

గోపాల్ వ్యవసాయానికి సహకారానికి వచ్చిన చంద్రకళ అనే చిన్నపిల్ల దాన్యలక్ష్మి తల్లి అన్న దాన్యలక్ష్మి చేలో పెరిగినవాడు.

దాన్యలక్ష్మిని గురించిన చంద్రకళలో అమెను ఆమె ఇంటికి చేరుకుపోతే. ఆమె దాటుకోలేని విధంగా [illegible] ఒక [illegible] పెరిగిస్తాడు.

ఎంగిలాకు, గడుపుతి, [illegible] కులాలకంగుమ్మ, చంద్రకళ, ఒక [illegible] కాగితాలు [illegible] పరిచయం [illegible] దాటిగా నడిచాడు. పి. రామేశ్వరరావు కథను [illegible] ఎస్. ఎస్. [illegible] పదునైన సంభాషణలతో [illegible] శ్రీ సింగీతం శ్రీనివాసరావు, ఎస్. రాజేశ్వరరావు [illegible] దాటేలను [illegible] ఈ [illegible] మూర్తి రాధా కృష్ణమూర్తి, [illegible] పాండురంగారావు.

నగరంలో అతిథి

శ్రీమతి మార్గరెట్ రాబిన్సన్

[illegible] ఒకసారి [illegible] శ్రీమతి రాబిన్సన్ [illegible] ఉస్మానియా [illegible] విద్యార్థులకు [illegible] పాల్గొని [illegible] పాఠాలను [illegible] ఎవరి మెప్పూ పొందని రచనను చేయమని

—శ్రీ ఎం.వి.ఆర్. శాస్త్రి.

[illegible] పరం [illegible] ఎన్నిసార్లు. ఈ పర్యటనం అనిపించాడో. [illegible] ప్రజల [illegible] కార్యక్రమంగా [illegible] చేయడం [illegible] లోగడ [illegible] జిల్లా ప్రజలకు [illegible] గ్రంథస్థం చేయడం [illegible] చెప్పారు.

"ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి, హైదరాబాద్

దక్షిణాఫ్రికాలో సాయుధ పోరాట విధానం

—సమితి జనరల్ అసెంబ్లీ సమర్థన

న్యూయార్క్, నవంబర్ 10— వివిధ హత్యలతో సహా అమానుషమైన ఒప్పనీతిని మెజారిటీవర్గం విషయంలో అమలు పరిచడం ధృష్ట్యా సాయుధపోరాటం మినహా దక్షిణాఫ్రికాలోని మెజారిటీ ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గం ఏదీలేదని ఈ తీర్మానంలో జనరల్ అసెంబ్లీ స్పష్టంచేసింది.

ఈ తీర్మానానికి అనుకూలంగా 110 వోట్లురాగా, వ్యతిరేకంగా 8 వోట్లువచ్చాయి. 20 రాజ్యాలు వోటింగులో పాల్గొనలేదు.

ప్రిటోరియా ప్రభుత్వంతో సమితి సత్యదేశాలు అన్ని విధాలైన దౌత్య సంబంధాలను త్రెంచివేసుకోవాలనికూడా తీర్మానంలో విజ్ఞప్తి చేయడం జరిగింది.

దక్షిణాఫ్రికాలో పెట్టుబడులను నిలిపివెయ్యాలన్న ప్రతిపాదనను కూడా జనరల్ అసెంబ్లీ ఆమోదించింది.

బంగాళాఖాతంలో వాయుగుండం

మద్రాసు, నవంబరు 10— బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వచ్చే మంగళవారానికి నెల్లూరు వద్ద తీరం దాటవచ్చునని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం ప్రభావంవల్ల, వచ్చే రెండు రోజులలో తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో విస్తృతంగా భారీవర్షాలు పడవచ్చు.

నెల్లూరు, ప్రకాశం జిల్లాలలో అదే కాలంలో చెదురుమదురుగా భారీవర్షాలు పడవచ్చునని ప్రత్యేక వాతావరణ ప్రకటనలో పేర్కొన్నారు.

జనవాక్యం

శ్రీ సత్య సాయిబాబాపై దర్యాప్తు

"పదార్థాన్ని సృష్టించలేము, నాశనం చేయలేము (Matter can neither be created nor destroyed) అనే సిద్ధాంతాలలో తత్వశాస్త్రాలకుడి సిద్ధాంతాలలో ఒకటి. అలాగే 'మెటీషియన్లు' మాత్రంగారిలోనుంచి విభూతి తెప్పించడం, నోట్లో నుంచి రాళ్ళు తెప్పించడం, మొదలైన పనులు తమ హస్తలాఘవంద్వారా చేస్తుంటారు. కాని, వారెవరూ తాము దేవుళ్ళమని చెప్పుకోవడం లేదు. కాని పుట్టపర్తిలో నివసిస్తున్న శ్రీ సత్యనారాయణ రాజు అనే వ్యక్తి తనను "భగవాన్ శ్రీ సత్య సాయి బాబా" అని ప్రకటించుకొని, తన మ్యాజిక్‌ల ద్వారా దేశదేశాలలో అశేష ప్రజానీకాన్ని మోసం చేస్తున్నాడు. డాక్టర్ నరసింహయ్య వంటి రాష్ట్రపతులు, సత్యదేరూపణకోసం తమదు అవకాశం ఇవ్వమని అడిగితే వారిని దీపులు, దోపులతో పోల్చి నిందిస్తున్నారు. కనుక ప్రభుత్వాలోకం దర్యాప్తే సత్యనిరూపణకు మార్గం. అందువలన దేశంలో 'సత్యమేవ సంధానక్రియ' అంటూ సత్య సాయిబాబా వ్యవహారంపై దర్యాప్తు జరపవలసి. తద్వారా ప్రజలకు మభ్యపెట్టి ఆంధ్ర విశ్వాసాలను పెట్టుకుని ప్రచారంచేసి ప్రజలను తప్పుదోవపట్టిస్తున్న వ్యక్తిపై తగ్గు చర్య తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

కోవెల్ లక్ష్మీకాంతారావు, రామనూరు, ప్రకాశం జిల్లా.

చరిత్ర రోడ్డులో రోడ్డు

గుంటూరుజిల్లా మాచర్లలో గీత అనుకెలుగా ఎ. బి. సి. పండితారాధ్యులు మూడు, రెండు కిలోలు, కిలో చొప్పున ఇస్తున్నారు. లోగడ నాలుగు, మూడు, రెండు కిలోల చొప్పున ఇచ్చారు.

అదికాకుండ ఇచ్చిన ఉత్తర్వులప్రకారం లగ్గంచి ఇస్తున్నామని రేషన్లు తెలుపుతున్నారు.

లగ్గంచి ఇవ్వడంవలన పండితారావు చాలక, విడిగా కొనలేక చాలామంది ఇబ్బంది పడుతున్నారు.

/అదనపు కోటాను సరఫరా చేసి అయినా ఇదివరకువలెనే పండితారావు ఇవ్వించవలసినదిగా కోరుతున్నాను.

పట్టా సుబ్బారావు, బర్నర్టిస్టు, మాచర్ల

మాచర్ల పార్కు

మాచర్ల బ్రహ్మానందరెడ్డి పార్కులో పశువులు, కుక్కలు, గొర్రెలు, మేకలు అడుతున్నాయి. కొందరు చెట్ల కొమ్మలను నరుక్కుపోతున్నారు. పశువుల కావరులు గేదెలను మేపుతున్నారు. ప్రభుత్వం వారు ఈ పరిస్థితిని గ్రహించి ఈ పార్కును కాపాడవలసినదిగా కోరుతున్నాను.

ఇప్పలోళ్ళ చినమీరాంధలు, మాచర్ల, గుంటూరు జిల్లా.

ప్రధానితో మెక్‌నమారా చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 10— ప్రపంచ బ్యాంకు ప్రెసిడెంట్ రాబర్ట్ మెక్‌నమారా నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని చర్చలు జరిపారు. అంతకు శ్రీ మెక్‌నమారా గౌరవార్థం ప్రధాని విందు ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

భద్రాచలము నార్త్ లాగింగు డివిజను–భద్రాచలము.

టేకు, మారుజాతి కలప, పుల్ల నోటీసు

వేలమువేయు స్థలము	తేదీ సమయం	ఫలసాయము వివరములు
ప్రభుత్వ కలప డిపో వెంకటాపురం	23–11–76 ఉ॥ 10–00 గం॥	కలప 800 ఘ. మీ. పుల్ల 1000 .. బొగ్గు 550 బస్తాలు
చెరుకూడ సబ్ డిపో	23–11–76, 3 గం॥	కలప, 440 ఘ. మీ.
ప్రభుత్వ కలప డిపో	13–11–76	కలప, టేకు మారుజాతి 500 ఘ. మీ.
భద్రాచలము	14–11–76 ఉ॥ 10–00 గం.	పుల్ల 1,000 ఘ. మీ.
—డిపో—	24–11–76, ఉ॥ 10–00 గం॥	పుల్ల 1,000 ఘ. మీ.

పాట వివరములు షరతులు భద్రాచలం నార్త్ డివిజను లాగింగు అటవీశాఖ కార్యాలయము నుండి, ఆఫీసు పనిచేయు అన్నివేళలందు పొందవచ్చును.

[సం] వి. పి. వెంకటేశ్వర్లు,

1813/ Advt / 76/6–11–76

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు

అపరేషన్ డివిజన్ : గుంటూరు

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన వాటికి ప్రతి టెండరు స్పెసిఫికేషన్‌కు విడివిడిగా సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 20–11–76 తేదీ మ॥ గం. 1–00 వరకు తీసుకోబడి తిరిగి అదే రోజు సా॥ గం. 4–00 లకు అప్పటికి హాజరుకాగోరు టెండరుదార్లు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

కంట్రోల్ హౌస్‌లు నిర్మించుట

స్పెసిఫికేషన్ నెంబరు	పనియొక్క పేరు	సుమారు విలువ
1/76–77	అగ్నిగుండాల సబ్ స్టేషన్ (గుంటూరు జిల్లా) వద్ద కంట్రోల్ హౌస్ నిర్మించుట.	25,700–00
2/76–77	వినుకొండ సబ్ స్టేషన్ (గుంటూరు జిల్లా) వద్ద కంట్రోల్ హౌస్ నిర్మించుట.	36,200–00
3/76–77	గజపతినగరం సబ్ స్టేషన్ (గుంటూరు జిల్లా) వద్ద కంట్రోల్ హౌస్ నిర్మించుట.	41,600–00

పైన తెలియపరచిన అయిటములకు టెండరు స్పెసిఫికేషన్‌ల కాపీల కొరకు, ప్రతి స్పెసిఫికేషన్‌కు రు. 10.40 లు నగదుగానాగాని లేదా "డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, అపరేషన్, గుంటూరు" వారిపేర స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, గుంటూరులో చెల్లింపు అయ్యేలా డ్రాఫ్ట్ చేయబడిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగాని, చెల్లించి, 9–11–76 తేదీనుండి 19–11–76 తేదీ వరకు ఉ. గం॥ 11–00 లు మరియు సా॥ గం. 4–00 ల మధ్య దిగువ సంతకము దారుని కార్యాలయమునుండి పొందవచ్చును.

టెండరు స్పెసిఫికేషన్లకు చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోనూ వాపసు ఇవ్వబడదు. టెండరు స్పెసిఫికేషన్‌లు పొందుటలో పోస్టులు ఆలస్యములలో సహా జరిగే ఎట్టి ఆలస్యములనైనా ఈ ఆఫీసు బాధ్యత వహించదు.

(సం) ఎ. వి. రాఘవరెడ్డి,
డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్,
అపరేషన్ : గుంటూరు

గ్రాడ్సు : OPENGER
L.R. No. 2453

CENTRAL WAREHOUSING CORPORATION

(భారత ప్రభుత్వ యాజమాన్యము కలది)

కన్‌స్ట్రక్షన్ సెల్ IV

10–2–317/22, ఎ. విజయనగర్ కాలనీ, హైదరాబాద్ – 500 457

నెం. CWC/CC. IV/Warangal (Mini Godown)/ 76/77/210 Dated : 4-11-76

టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పని కొరకు సీలువేసిన అయిటం రేటు టెండర్లు నిమిత్తం, వైజ్యాగు, విజయవాడ, ఎంఇఎస్, ఆప్రూవ్‌డ్ కంట్రాక్టర్ల నుండి 24–11–76 తేదీ మ॥ గం. 3–00 ల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, 10–2–317/22, ఎ. విజయనగర్ కాలనీ, హైదరాబాద్ వారిచే తీసుకోబడి, తిరిగి అదేరోజు మ॥ గం. 3–30 లకు హాజరు అయిన టెండరుదార్లు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

క్రమ సం	పనియొక్క పేరు	ఎస్టిమేటు విలువ	ఎర్నెస్టు మనీ	టెండరు ఫారము	అనుమతించిన రాయితీ
1.	వరంగల్‌లోని సెంట్రల్ వేర్ హౌస్ వద్ద రోడ్లు మరియు ఎలక్ట్రికల్ ఇన్‌స్టలేషన్‌లో సహా 640 M.T. కెపాసిటీగల మినీగోడౌన్ నిర్మించుట	59,780/–	1,345/–	20/–	మూడు హామీలు

షెడ్యూళ్ళతోసహా వివరములుగల టెండరు నోటీసుకు పైన పేర్కొన్న సొమ్ము చెల్లించి (వాపసు ఇవ్వబడనది) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, హైదరాబాద్ లేదా సూపరింటెండెంట్, సెంట్రల్ వేరహౌస్, వరంగల్‌వారి కార్యాలయమునుండి కార్యాలయము పని చేయు ఏ రోజునైనా ఉ॥ గం. 10–00లు మరియు సా॥ గం. 4–00 ల మధ్య పొందవచ్చును. టెండరు షెడ్యూలు మరియు డాక్యుమెంట్లు 22–11–76 తేదీ వరకు అమ్మబడునని గమనించవలయును.

రిజిస్ట్రేషన్ పద్ధతిలో పంపు దాఖలుచేసిన పిమ్మట మాత్రమే టెండరు డాక్యుమెంట్లు జారీ చేయబడును.

(సం) మల్హాన్ సింగ్
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్.

ఆకాశవాణి

శుక్రవారం నవంబరు 12

విజయవాడ

ఉ॥ 8–30 షేక్ సుఖన్ సాహెబ్: క్లారినెట్. మ॥ 1–00 చిత్రతరంగిణి. 1–30 యువతులకు కావలసింది చదువా? ఉద్యోగమా? లేక వివాహమా? చర్చ– పార్థసారథి వారు: ఎం. జి. సోమయాజులు, వి. వెంకటేశ్వర్లు, ఎం. సి. దాసు, భట్టువారులు– త్రీలు: నాగేంద్రప్రసాద్ ప్రసంగం. పద చిత్రం: జి.వి.వి.సత్యనారాయణ: సా॥5–45 పండిట్ ఎన్. ఎన్. రతన్‌జన్‌కర్: గానం. 6.30 తెలుగుసాహిత్యానికి విశ్వనాథ వారి సేవ– ప్రసంగం, టి. లలిత: వీణ. 7–15 కోస్తా జిల్లాలలో గ్రుడ్ల ఉత్పత్తి– మార్కెట్టు: గోష్ఠి.

హైదరాబాద్–ఎ

ఉ॥ 8–30 ప్రేమా రామమూర్తి: గానం. మ॥ 12–40 బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ కార్మికులు సమర్పించు కవంబ వార్తా క్రమం. 1–00 చిత్రసీమ. సా॥ 5–45 బి. ఎస్. రాజా అయ్యంగార్: గానం. 6–35 సంభవామి యుగే యుగే–నాటకం. రచన: కె. కె. బి. శర్మ: 7–15 విత్తన పరీక్ష– చర్చ. నిర్వహణ: కె. వి. ఎస్. రావు. 8–00 మీరు కోరిన పాటలు. 8–45 లలిత సంగీతం: సి.హెచ్. లక్ష్మణాచార్య. 9–30 వి. ఎస్. అనంతరావు: వీణ.

హైదరాబాద్–బి

ఉ॥ 9–05 ఎం. వి. సోలాపూర్కర్: క్లారినెట్.

యువవాణి: ఉ॥ 7–05 సుగమసంగీత్: ఇంమార్ కర్ దిలీప్ శ్రీధర్. 7–50 ప్రధాతం– వి. జగన్ మోహన్ రచిత. ఈ సంఘంలో ఒక పెళ్ళిహాయిగు– ఎస్. రేవతి కృష్ణమూర్తి కథ. సా॥ 6–10 వి. ఎస్. శాంత: గానం. 7–05 మీచారక్తి– యోగవిద్య: రూపకం.

విశాఖపట్టణం

ఉ॥ 7–30 ఎం. బలరామయ్య: వేణువు 7–45 మధురిమ. 9–00 సినిమా పాటలు. మ॥ 12–00 మధుమంజరి. 1–00 రవిశంకర్: సితార్.

మద్రాసు – బి

మ॥ 12–40 ప్రదేశవార్తాలు – ఎస్. సావిత్రి ప్రసంగం. 1–05 పాశ్చాత్య సంగీతం. సా॥ 8.15 ఎస్. బాలచందర్: వీణ. 9–30 పుస్తక సమీక్ష: శాస్త్రీయ అస్పృశ్యతా దాస్యపు కీర్తనలు. సమీక్షకులు: ఎస్. పి. పార్థసారథి. 10–00 పాశ్చాత్య సంగీతం.

విపణివీథి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, నవంబరు 10—

బంగారం స్టాండర్డ్	558–00
వెండి	1,228–00

వేరుశనగ నూనె

విజయవాడ	735–00
నంద్యాల	670–00
ఆదోని	700–00

అపరాలు

విజయవాడ, నవంబరు 10—

రంధులు క్వింటాల్	190–00
మినుములు	242–00
పెసలు	118–03
నెనగలు	135–00
ధనియాలు	900–00
గుంటూరు	815–00

వేరుశనగకాయ

నంద్యాల	227–50
ఆదోని	215–90

కొబ్బరికాయలు

	కొత్తవి	పాతవి
విజయవాడ	750–00	930–00
పాలకొల్లు	650–00	
రాజమండ్రి	700–00	850–00

మిర్చి

గుంటూరు	1 వ రకం	575–00
	2 వ రకం	475–00

చింతపండు

మదనపల్లి	1 వ రకం	950–00
	2 వ రకం	820–00

కోడిగుడ్డు ధరలు

హైదరాబాదు పౌల్ట్రీ ట్రేడర్స్ అసోసియేషన్‌వారి నేటి ధర లివి:

కొనుగోలు ధర	రు 35
బోకు ధర	రు 36
చిల్లర ధర	రు 38

బొంబాయిలో నిన్నటి ధర : రు 40
(ఫోన్ నెం : 59394)



చిల్లుల్ల దాసు

దాదా! నీవు వెళ్ళినప్పటి నుండి నా ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నది. డాక్టర్లు గుండె జబ్బన్నారు. 2 నెలలు గవర్నమెంటు ఆసుపత్రిలో వుండి వెళ్ళగానే ఇంటికి వచ్చాను. ఈ సమయంలో నీవు లేకపోవడం నాకెంతో బాధగావుంది. ఇంటిల్లిపాది నీ కోసం తపిస్తున్నారు. కాసనీవు ఎక్కడవున్నా వెంటనే రావలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు,
చిల్లుల్ల వెంకన్న, 8–3–42, రజకవీధి, ఖమ్మం.

GOUTHAMI SAVINGS & FINANCE (PVT) LTD

P.B.No. 27, Gandhi Chowk, Tenali – 522201.

నేడే రు.29లు చెల్లించి మీఇందిరా గ్రూపులో మెంబరుగా చేరండి. 14" ప్లాస్టిక్ బ్యాగ్ ఉచితముగా పొందండి. 19.248 బహుమతుల విలువ మొత్తం 2,60,400.

1. సువేగా మోపెడ్ 2. మినీ రాజ్ దూత్‌లుగెలుపొందేటందుకులభించిన ఒక అపూర్వ అవకాశాన్ని జారవిడుచకండి.

మా పుష్పక్ గ్రూపులో రూ 150 లు మొదటినెల చెల్లించిన తదుపరి 22 నెలలు రు 125 లు చెల్లించి సువేగా మోపెడ్ పొందండి. మొత్తంసభ్యులు 150మంది. కాలపరిమితి 23 నెలలు. నెలవారి డ్రా యందును డ్రాలో గెలుపొందినవారు మిగతా సొమ్ము చెల్లించనవసరంలేదు.

రెండు గ్రూపుల సభ్యుల సంఖ్య పరిమితంగా యున్నది. త్వరపడి మెంబరుగా చేరండి. అతిత్వరలో డ్రా తీయబడును.

పైనాన్స్ లభించును

భూమి, బిల్డింగ్, ప్లాటు, షాపు, ప్రైవేట్ లిమిటెడ్, పరిశ్రమ, మిల్లు మరియు ఫ్యాక్టరీ వగైరాల పై రు. 20,000 లు మరియు అపైన ఫైనాన్స్ లభించును.

వడ్డీకి ఋణము లభించును.

సిండికేట్ కార్పొరేషన్

శాంతిభవన్ 5 వ అంతస్థు [న్యూ బిల్డింగ్]
జవేరీ బజారుకార్నర్, కల్బాదేవి రోడ్.
బొంబాయి—400 002
ఫోనులు : 339900 - 329100

అఫీసు ఆఫీసు అసిస్టెంటు కరెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ డివిజన్, మధురై–2

వేలం నోటీసు

C. No. V/25/13/76

కస్టమ్స్ చట్టం 1962 ప్రకారం స్వాధీనం చేసుకొనబడిన మరియు జప్తుచేయబడిన మోటారు బాహనములు క్రింద పేర్కొనబడిన విధంగా బహిరంగవేలంలో అమ్మబడును.

క్ర. సం.	బాహనం వివరం	అందజేసిన స్థలం	వేలం జరుగు తేదీ మరియు స్థలం
1. 89/71–72 సి. సి. తరువు	అంబాసిడర్ కారు MYM 1669	ఆఫీస్ ఆఫ్ ది అసిస్టెంటు కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ డివిజన్, 19, మేరీ కార్నర్ రోడ్డు, కందోడి మెంబరు తమిళనాడు–1	22–11–76 తరువు
2. 14/71–75 సి. సి. తరువు	అంబాసిడర్ కారు TMP 7352	—డిట్టో—	22–11–76 తరువు
3. 16/70–71 సి. సి. తరువు	అం సిడర్ కారు M.D.Y 7756	ఆఫీస్ ఆఫ్ ది అసిస్టెంటు కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, నం. 7, కాయిల్ రోడ్డు, తమిళనాడు–1	22–11–76 తరువు
4. 21/71–72 సి.సి.తరువు	లాండ్ మాస్టర్ M.D.S 6186	—డిట్టో—	22–11–76 తరువు
5. 61/69–70 సి.ఐ.యు. మద్రాసు	డ్రైవింగ్ స్కూల్ కారు M.S.M 5929	ఆఫీస్ ఆఫ్ ది అసిస్టెంట్ కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ డివిజన్, 25 వ. టి. రాజన్ రోడ్డు, మహాలింగపురం, మధురై–2	23–11–76 మధురై
6. 27/71–72 సి.సి.మధురై	అంబాసిడర్ కారు M.P.O 8101	—డిట్టో—	25–11–76 మధురై
7. 31/71–72 సి.సి. మధురై	ఫార్గో వాన "శంకర్" MSS 8012	—డిట్టో—	25–11–76 మధురై

ఈ వాహనములను ఉంచబడిన స్థలములను ఉ॥ గం. 11–00 మరియు సా॥ గం. 5–00ల మధ్య ఏ పనిదినము నందైనా వీక్షించవచ్చును.

ఈ వేలం షరతులు వేలం జరిగేముందు తెలియపర్చబడును. వేలం దక్కించుకుని వేలం చేయు జాబితాదారుడు ఏ అయిదవ రోజునకూ ఏ కారణము లేకుండా ఆమోదించిన పక్షాన రిజర్వుచేసుకొనబడినది.

Davp 532 (112) 76

కారు అమ్మకం

మంచి కండిషన్‌కోవున్న 1970మోడల్ మార్కు II అంబాసిడర్ కారు అమ్మబడును. కొనుక్కునేవారు కొత్తగా పెట్టబడి పెట్టనవసరంలేదు. ఆసక్తి కలవారు బాక్స్ నెం. 1076 C/o ఆంధ్రజ్యోతి, విజయవాడ–10.

ఆగ్నేయ రైల్వే

ఎవరికీ చెందని, క్లెయిమ్ చేయని మరియు డెలివరీ తీసుకోని కన్‌సైన్‌మెంట్ల వేలం అమ్మకం.

బుక్ చేసిన మరియు బుక్ చేయబడని గడువు తేదీనుంచి 15 రోజుల లోగా తగిన చార్జీలు చెల్లించి డెలివరీ తీసుకోవలసినవి తీసుకోకుండా 3/6 మూసబడుంటే గా ఈ రైల్వే ఆధీనంలో వున్న కన్‌సైన్‌మెంట్లు విశాఖపట్టణం టౌన్ గూడ్స్‌షెడ్‌లో 29–11–76 తేదీన బహిరంగ వేలంలో అమ్మబడును.

అవరమైనచో అమ్మకం తరువాత పని చేయుదినమున కొనసాగింపబడును. అమ్మబడే వస్తువుల వివరములు గూడ్సు సూపరింటెండెంట్ నుంచి పొందవచ్చును. వేలము జరిగేతేదీముందురోజుగం. 8–00లు మరియు గం. 18–00 ల మధ్య విశాఖపట్టణము టౌన్ గూడ్సుషెడ్‌లో కన్‌సైన్‌మెంట్లు చూడవచ్చును.

ఏ కారణము చూపకుండానే లేదా ఎట్టి నోటీసులు లేకుండానే ఏ సమయంలోనైనా ఏ కన్‌సైన్‌మెంటు అయినా వేలము నుండి మినహాయించే అధికారము రైల్వే రిజర్వు చేసుకొని వున్నది.

డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్, వాల్తేరు

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అటవీ శాఖ

ఏలూరు హౌస్టు డివిజనులో ఖాళీ అయ్యి, ఖాళీ చూపుతి పనిపాయము రేంజి యూనిట్లు మరియు విజయవాడ రేంజరోని యందు హాస్టలు రు. 15–11–1976 న హరు వారం ఉదయం 11–00గంటలు నుండి ఏలూరు మండల అటవీశాఖ అధికారిచేగాని వారి అనుమతిపొందిన వారిచేగాని, ఏలూరు మండల అటవీశాఖ కార్యాలయం అవరణములో బహిరంగముగా వేలము చేయబడును. వీరు యూనిట్లు వివరములు, వేలము నిబంధనలు ఏలూరు అటవీశాఖ కార్యాలయం నుండి గాని, దానికి సంబంధించిన రేంజ కార్యాలయముల నుండిగాని, కార్యాలయం పనిచేయు రోజులందు పొందవచ్చును.

(సం) బి. సుధాకరరెడ్డి,
మండల అటవీశాఖాధికారి,
ఏలూరు మండలం, ఏలూరు.

1800/Advt/76/6–11–76



స్వదేశాగమనం

ఎరంజీవి అట్లూరు విజయ రాఘవ S/o ఇడుపోత్తం) ఉన్నత విద్య నిమిత్తమై అమెరికానుండి నేటి స్వదేశమును చేరుచున్న సందర్భములో శుభాకాంక్షలు.

కుటుంబ సభ్యులు
మరియు బంధుమిత్రులు
గుంటూరు.
విజయవాడ–3 (ఫోన్ : 77751)



సంస్మరణ

6 వ వర్ధంతి

M.V.V. ప్రసాద్

జననం. 7–7–49 మరణం 11–11–71 ఎన్ని సంవత్సరాలు గడిచినా మీ జ్ఞాపకాలు మమ్మల్ని వదలి అనుక్షణమూ వున్నవి. ఇట్లు,
తల్లి: సూర్యకాంతమ్మ, చెల్లెళ్ళు: సూర్యకాంతమ్మ, తల్లి సూర్యకాంతమ్మ మరియు కుటుంబ సభ్యులు. బాపట్ల, చెరాలి (తాలూకా)

ఉత్తేజాన్నిచ్చే కొత్త విశ్వసనీయత్రయం

పాలసీల గురించి మీ ఎల్. ఐ. సి ఏజెంటును వాకబు చేసారా?

'మనీ బ్యాక్' పాలసీ (డబ్బు ముందు చెల్లింపు పాలసీ)
కాలపరిమితి తీరకముందే నిర్ణీత వ్యవధులలో ఇతర పథకాల క్రింద కన్న త్వరగానూ, ఎక్కువగానూ, సొమ్ము తిరిగి ఇవ్వబడుతుంది.

'క్యాష్ & కవర్' పాలసీ (నగదు & రక్షణ పాలసీ)
ప్రతి సంవత్సరాలు దాటువాలలో సొమ్ము ధారాళంగా చెల్లింపబడుతుంది—జీవితాంతం పూర్తి సొమ్ముపై బోనసులతో సహా—పైగా జీవిత కాలమంతా జీవిత రక్షణ.

'ప్రోగ్రెసివ్ ప్రొటెక్షన్ పాలసీ' (వర్ధమాన సంరక్షణ పాలసీ)
కొత్తగా వచ్చినట్టి చేసే పనిగానీ, వైద్య పరీక్షతోగానీ పని లేకుండా, పాలసీపై విలువ నిర్ణీత వ్యవధులలో పెరుగుతూ ఉంటుంది.

మారే కాలానికి... మారుతున్న అవసరాలకు

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

योगक्षेम वहाम्यहम्

daCunha/LIC/38 TEL.

పనిలోగాని తీరికలోగాని అత్యుత్తమ ప్రదాయిని!

మజా



ఎప్పుడైనా సరే, ఎక్కడైనా సరే సందర్భోచితమైనది– మజా సిగరెట్టే. ఆనందంలో అనుభవాలన్ని రెట్టింపుచేసేది మజా ఒక్కటే.

ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్య పట్టణాలలో లభిస్తున్నాయి.

నవభారత్ టొబాకో కంపెనీ లిమిటెడ్

భారతీయ సిగరెట్లను విరివిగా విదేశాలలో అమ్మేవారిచే తయారి

ASP/NB1/7610

STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

"ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్య పట్టణాలు మరియు మద్రాసులోను లభించును"

నటసార్వభౌమ రాజకుమార్ నటించిన

నవంబర్ 12 విడుదల!

పూర్తి వినోదాల విందు!

ఫల్గుణా కంబైన్స్

నారదవినోదం

దర్శకత్వం: పై. ఆర్. స్వామి నిర్మాత: పి. వి. కామేశ్వరరావు B.A.

ప్రజెంట్: నవభారత్ లక్ష్మీఫిలిం

LAKSHMI PUBS

రాష్ట్ర సర్వీసులో ఎస్.ఎస్.సి సిబ్బంది విలీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10—రాష్ట్రంలోని వివిధ హైస్కూళ్ళలోవున్న నేషనల్ ఫిట్‌నెస్ కోర్ ఇన్‌స్ట్రక్టర్లు 240 మందిని రాష్ట్ర సర్వీసులో వ్యాయామ విద్యోపాధ్యాయుగా విలీనం చెయ్యడానికై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

వీరి సర్వీసు విలీనీకరణ 1-11-1975 నుంచి అమలులోనికి వచ్చినట్టు పరిగణించడం జరుగుతుంది.

ఈ ఇన్‌స్ట్రక్టర్లు కేంద్రప్రభుత్వం ఆదేశాల క్రింద పనిచేస్తున్నారు.

వీరి సర్వీసుల సమస్యపై శాసన సభలోని ఉపాధ్యాయ ప్రతినిధులతో, విద్యాశాఖ అధికారులతో మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు జరిపిన చర్చల అనంతరం ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నది.

ఈ నిర్ణయాన్ని గైకొన్నందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞత వ్యక్తం చేస్తూ ఎన్. ఎస్. సి ఇన్‌స్ట్రక్టర్ల సంఘం ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీ ఎ. వి. చలపతిరావు ఒక ప్రకటన చేశారు.

1885 నుంచి ఈనాటికీ తేలని కోర్టు కేసు

న్యూఢిల్లీ, నవంబర్ 9— కోర్టుల నుంచి న్యాయం పొందడంలో జరుగుతున్న విపరీతమైన ధనవ్యయం, కాలాతీతమవుతున్న దృష్ట్యా ప్రజలకు కోర్టు వ్యాజ్యాలంటే నిస్పృహ ఏర్పడుతున్నదని న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు రాజ్యసభలో అన్నారు.

వ్యాజ్యాలు సంవత్సరాల తరబడి కోర్టులో ఏ విధంగా నలుగుతున్నది శ్రీ గోఖలే సోదాహరణంగా వివరించారు.

1870లో ఒరిజినల్ కోర్టులో ఒక కేసు దాఖలైంది. ఈ కేసుకు సంబంధించిన తగినంత కోర్టుఫీజు చెల్లించారా, లేదా, ఈ కేసును పరిశీలించే అధికారం కోర్టుకు వుందా, లేదా అనే విషయాలు తేల్చవలసిన కేసు అది. ఈ కేసు ఐదేళ్ళపాటు నడచిన తర్వాత, నాలుగు నెలల క్రితం ఆ కేసును విచారించే అధికారం ఆ కోర్టుకు లేదని తీర్పు వచ్చింది. ఈ తీర్పు కూడా తుదివాదన ముగిసిన ఏడాదికి ఇవ్వడం జరిగింది.

అలాగే 1885 లో దాఖలైన మరొక కేసు ఇంకా అవరిష్కృతంగా వుంది.

అంతుపట్టని అంగారక గ్రహం

వాషింగ్టన్, నవంబర్ 10— అంగారక గ్రహోపరితలం మీద వున్న రోదసీ నౌక నుంచి అందుతూ వస్తూన్నట్టుగా అమూల్యమైన సమాచారాన్ని సేకరించడం జరుగుతున్నది. అయినప్పటికీ, భూమండలం పొడగు గ్రహంలో సూక్ష్మదర్శిని సహాయంతోగాని చూడలేని ప్రాణికోటి వున్నదో లేదో చెప్పలేని స్థితిలోనే శాస్త్రజ్ఞులు వుండిపోయారు. నిన్న రోదసీ నౌకతో సంబంధాలు తెగిపోయాయి. ఒక మాసం రోజులు వరకు పరిస్థితి ఇదే విధంగా వుంటుంది. ఈ సందర్భంలో శాస్త్రజ్ఞులు చూట్లాడుతూ తామురిపిన జీవరసాయన సంబంధమైన ప్రయోగాలు అంగారకునిలో ఏదో విధమైన సంచలనం వున్నట్టుగా సూచిస్తున్నవని మరల చెప్పారు.

ప్రధాని సూచన

(1 వ పేజీ తరువాయి)

విశ్వసిస్తున్నట్టు శ్రీమతి గాంధి ఉద్ఘాటించారు.

పురోభివృద్ధి సాధనలో కార్మికులు ఉత్సాహంతో పాల్గొనకపోతే దీర్ఘకాలిక ఉత్పాదకశక్తి అభివృద్ధి వడకాలు సవలీకృతం కాజాలవని ఇతరదేశాలలో గడించిన అనుభవంవల్ల తేటతెల్లమౌతున్నదని ప్రధాని పేర్కొన్నారు.

ఇండియాలోకొన్నిపరిశ్రమలు మాత్రమే ప్రోత్సాహకర పద్ధతులనుఅవలంబిస్తున్నాయని ఆమె చెప్పారు.

శ్రీమతిగాంధి ఇంకా ఇలా అన్నారు.—

"కార్మికులతో సాధారణ వేతన పు ఒప్పందాలు కుదుర్చుకునే తాత్కాలిక పద్ధతులకు బదులు ఉత్పాదిక శక్తిని అభివృద్ధి జరిపే దీర్ఘకాలికపు ఒప్పందికలను పాటించుకునే ధోరణిలో మనము; ఆలో[illegible]లకు శిక్షణ ఇవ్వడానికి గల ప్రాధాన్యాన్ని వివరిస్తూ, ఈ విషయంలో పరిశ్రమలకు, సాంకేతిక విద్యా సంస్థలకు మధ్య మరింత సన్నిహిత సహకారం వుండాలని ఆమె సూచించారు.

రాజ్యాంగ సవరణలు

ప్రస్తుతం చట్టం రూపాన్ని పొందుతున్న రాజ్యాంగసవరణల గురించి ప్రస్తావిస్తూ శ్రీమతి గాంధి ఇలా అన్నారు:

"మనము స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్నప్పుడు మనకు రెండు ప్రధాన లక్ష్యాలు వుండేవి. రాజకీయ విధానాలలో ప్రజలు పూర్తిగా భాగస్వామ్యం పొందేటట్టు చూడడం మొదటిది. జాతీయ స్వాతంత్ర్యం, సమగ్రతలకు ఎదురైనవన్నీ సవాళ్ళనుత్రిప్పికొట్టి, ఎంతోకాలంగా పట్టి పీడిస్తున్న దారిద్ర్య, అసమానత సమస్యలను అధిగమించడానికి మన ఆర్థిక శక్తిని నిర్మించుకొనడం రెండవది.

"ఈలక్ష్యంతోనే మనము రాజ్యాంగాన్ని నిర్మించుకున్నాము. ప్రణాళికాబద్ధమైన పురోభివృద్ధి కృషికి ఉపక్రమించాము. రాజ్యాంగం ఈ లక్ష్యాలను స్ఫుటంగా వెల్లడించింది. ప్రాథమిక హక్కుల అధ్యాయం ఒక్కటే స్వాతంత్ర్య ప్రధానలక్ష్యం అని భావించడం పొరపాటు. ఆదేశక సూత్రాల అధ్యాయంలో పొందు పరచిన భావాలు లేకుండా ప్రాథమిక స్వత్వాలు పరిరక్షితం కావడమంటే స్వాతంత్ర్యం కేవలం కలవారి వరం కావడమే."

ఉత్పాదకశక్తిని పెంపొందించడంలో ఆధునిక సాంకేతిక పద్ధతులకు, ఉత్తమ నిర్వహణ విధానాలకు సంబంధించిన అంశాలతోపాటు మానసిక, మానవత్వ సంబంధమైన విషయాలపరకూడా ప్రాధాన్యమివ్వవలసివుందని. అట్టి వర్షితులు ఏర్పడవలసినంటే ఉత్తమ ఆశయ ప్రేరితులు కావడం, ఉత్తమ పారిశ్రామిక సంబంధాలు ఏర్పరచుకోవడం కార్మికులను చైతన్య పూరితులను కావించే సృజనాత్మక విధానం అత్యవసరమని, అయితే, ఈ అంశాలకు అవసరమైనంత ప్రాధాన్యమివ్వడం జరగలేదని ఆమె చెప్పారు.

కార్మికుని జడప్రాయునిగా భావించరాదని, మానవతా దృక్పథానికి అనుగుణంగా నడుచుకునే వ్యక్తిగా పరిగణించాలని ఆమె ఉద్బోధించారు.

సామర్థ్యం అంటే ఉత్తమరీతిని ప్రజలు కృషిచేయడమేనని, ఉత్తమ భాగస్వామ్యం వారికి లభిస్తే అట్టి సామర్థ్యం సమకూరగలదని శ్రీమతి గాంధి వివరించారు.

ఆర్థిక పురోభివృద్ధి సాంఘిక, ఆర్థిక వ్యాయం వర్ధిల్లడానికి సూచన కావాలని ఆమె ఉద్బోధించారు. ఇందుకోసంపరస్పర విశ్వాసం, దీక్షాబద్ధమైన వాతావరణంలో ఉత్పాదక శక్తిని పెంపొందించడానికి తగు చర్యలు తీసుకోవాలనిఆమె తెలిపారు.

19 న శ్రీ హనుమయ్య సరసరావుపేట రాక: ఆహ్వానసంఘం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

సరసరావుపేట, నవంబరు 10—ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవాల సందర్భంగా 19వ తేదీన ఇక్కడకు రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య వస్తున్నారు.

ఈ సందర్భంలో ఊరేగింపు బహిరంగ సభల నిర్వహణకు ఈ క్రిందివారితో ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేశారు:

గౌరవ అధ్యక్షులు: శ్రీ పుల్లెల దశరథ రామయ్య, శ్రీ పి. ఎస్. ఆర్. కృష్ణయ్య చౌదరి. అధ్యక్షుడు: శ్రీ షేక్ దాదా సాహెబ్. ఉపాధ్యక్షులు: శ్రీయుతులు నాగసరపు రామారావు, రాఘవరావు వెంకటేశ్వర్లు, మహమ్మద్ మొహిద్దీన్. చేదగిరి నరసింహం, మంగళగిరి అబ్రహామ్.

ప్రధాన కార్యదర్శి: శ్రీ చంద్రసూర్య నారాయణ చౌదరి కార్యదర్శులు: శ్రీయుతులు షేక్‌ఖాదర్‌వలి, వనమా సుబ్బారావు, చెల్లుల జగన్నాథరావుయాదవ్, షేక్ మహమూద్, కోశాధికారి: డాక్టర్ కోడెల శివప్రసాదరావు.

రాజ్యసభ ఆమోదం

(1 వ పేజీ తరువాయి)

రణ బిల్లుపై సమగ్ర చర్చ జరుగగలదని న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే నేడు రాజ్యసభలో పేర్కొన్నారు.

ఒక తీర్మానం రూపంలో ఈ అంశాన్ని ఎ.ఐ.సి.సి.లో ప్రతిపాదించడం జరుగుతుందని ఆయన అన్నారు.

లోకసభగడువును ఐదేళ్లనుంచి ఆరేళ్లకు పొడిగించడానికి ఉద్దేశించిన క్లాజుపై సభలో జరిగిన చర్చకు ఆయన జవాబిస్తూ,కాంగ్రెస్ పార్టీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొనకుండా ఈ విషయంలో నిర్ణయం జరిగిందన్న ఆరోపణను ఖండించారు.

ఈఒక్కక్లాజుమాత్రమేకాక, రాజ్యాంగ సవరణలు మొత్తంగా ఎ.ఐ.సి.సి. లో చర్చకు రాగలవని ఆయన వివరించారు.

ఈ క్లాజుపై కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గుప్త చేసిన విమర్శను ఆయన ప్రస్తావించి,ఈపొడిగింపుప్రతిపాదనను శ్రీ గుప్త వ్యతిరేకించినా తాను బాధపడవనని. అయితే కాంగ్రెసు పార్టీని గురించి బాధపడవలసిన అవసరంమాత్రం ఆయనకు ఎంతమాత్రం లేదని శ్రీ గోఖలే వివరించారు.

కాంగ్రెసు పార్టీలో భావప్రకటనకు స్వేచ్ఛ వుంటుందని. అయితే, పార్టీ ఒక నిర్ణయం అంటూ చేశాక సభ్యులంతాదానికి కట్టుబడి దాని అమలుకు కృషి చెయ్యాలని ఆయన అన్నారు.

లోకసభ గడువు విషయంలో రాజ్యాంగ నిర్ధాయక సభలో జరిగిన చర్చలను తాను శ్రద్ధగా పరిశీలించానని. ఈ గడువును ఐదు సంవత్సరాలుగా నిర్ణయించడంలో సైద్ధాంతిక ప్రాతిపదికలు ఏవీలేవని. అందువల్ల గడువు ఆరేళ్ళకు మార్చడంలో అసంబద్ధత ఏదీలేదని ఆయన వివరించారు.

ఈ క్లాజుకు శ్రీ గుప్త ప్రతిపాదించిన సవరణకు సభ మూజువాణి ఓటుతో తిరస్కరించింది.

1976 సంవత్సరానికి నోబెల్ బహుమతులు పొందిన అమెరికన్ శాస్త్రవేత్తలు: డాక్టర్ శామ్యుల్ సి. సి. టింగ్, డాక్టర్ రిచర్డ్ రిక్టర్ [ఫిజిక్స్], డాక్టర్ విలియమ్ లిప్స్‌కూంబ్ [కెమిస్ట్రీ], డాక్టర్ డి. కార్లటన్ గజ్‌డుసెక్, డాక్టర్ బరూచ్ ఎస్. బ్లమ్‌బెర్గ్ [వైద్యశాస్త్రం]

దేశంలో ప్రస్తుత ఎగుమతి విధానం కొనసాగింపు

—కేంద్ర వాణిజ్య మంత్రి హామీ

న్యూఢిల్లీ, నవంబరు 9—భారతదేశంలో వలసిన పనిలేదని వాణిజ్య మంత్రి శ్రీ డి. ఎగుమతులను ప్రోత్సహించే పారిశ్రామిక పి. చబోపాధ్యాయ నేడు ప్రభుత్వం తన విధానం మరికొంత కాలం కొనసాగుతుం పున బ్రిటిష్ ప్రతినిధివర్గానికి హామీ ఇచ్చారు.

నేటి మధ్యాహ్నం సర్ రాల్ఫ్ బాట్‌మెన్ నాయకత్వాన ప్రతినిధివర్గం శ్రీ చబోపాధ్యాయతో సమావేశం జరిపింది.

బ్రిటిష్ వస్తువుల దరలు ఎక్కువని, అయితే అది అంతర్జాతీయంగా పోటీకి రాగలిగే వాటిని ఇండియాకు దిగుమతి చేసుకొనడం పెంచవచ్చునని శ్రీచబోపాధ్యాయ, భారత వాణిజ్యవేత్తలు, బ్రిటిష్ ప్రతినిధి వర్గానికి చెప్పారు.

గత మూడేళ్ళగా ఇండియా నుంచి ఇంగ్లండ్‌కు ఎగుమతులకన్న దిగుమతులు ఎక్కువగా వుంటున్నాయి.

కేన్సర్ నిరోధానికి బి.సి.జి. వ్యాక్సిన్

న్యూఢిల్లీ, నవంబరు 10 — క్షయ వ్యాధి నిరోధానికి హామూలుగా ఉపయోగించే బి.సి.జి. వ్యాక్సిన్, కేన్సర్ వ్యాధి పెరుగుదల నిరోధానికి కూడా ఉపయోగపడుతుందని ఇక్కడ ఇండియన్ కాలేజ్ ఆఫ్ ఎలర్జీ, అప్లయిడ్ ఇమ్యునాలజీ 10 వ వార్షికోత్సవాలలో వెల్లడైంది.

బొంబాయిలోని భాభా అణుపరిశోధన కేంద్రంలో పనిచేసేవారు, కలకత్తాలోని చిత్తరంజన్ నేషనల్ రీసెర్చి కేంద్రంలో పనిచేసే వారు ఎలుకలపై తాము చేసిన ప్రయోగాలవల్ల ఆ ఫలితాలు కనిపించాయని తెలియజేశారు.

తుపానువల్ల ద్రాక్ష తోటలకు నష్టం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10— ఇటీవలి తుపాను కోస్తాజిల్లాలలో గణనీయమైన స్థాయిలోనే సంభవించిందని, అయితే రాష్ట్రం లోపలి ప్రాంతాలలో పరిస్థితిని మరింత అధ్వాన్నంచేసిందని ద్రాక్ష ఉత్పత్తిదార్లు అన్నారు.

తుపాను వల్ల హైదరాబాద్, చుట్టుపట్ల ప్రాంతాల ద్రాక్ష రైతులు తీవ్రంగా దెబ్బతిన్నట్టు ఆంధ్రప్రదేశ్ ద్రాక్ష ఉత్పత్తిదారుల సంఘం విడుదలచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

ఈ తుపాను వల్ల పెక్కు ద్రాక్ష మొక్కలు ప్రళ్ళతో సహా పడిపోవడమే కాక, చిగురు, పూత కూడా రాలిపోయింది.

నష్టాన్ని అంచనాచేయడం కష్టమైన పనికి, ఇప్పటికే ఇబ్బందులను ఎదుర్కొంటున్న ద్రాక్ష రైతులకు మరింత నష్టదాయకమని ప్రకటనలో తెలిపారు.

పార్టీ పతాకాన్ని ముంజేతి మీద పచ్చబొడిపించుకోవలసిందని తమను నిర్బంధం చేసినట్టుగా అన్నా డి. ఎం. కె. సంచి నిష్క్రమించిన వారు చేసిన ప్రకటన నిజంకాదని తమిళనాడు గవర్నర్ శ్రీ పాండ్యన్ ఖండించినట్టు మద్రాసు వార్త

వెస్టిండీస్, ఇండియా మహిళా క్రికెట్ టెస్ట్ "డ్రా"

మద్రాసు, నవంబరు 9— వెస్టిండీస్, ఇండియా మహిళా జట్లమధ్య జరిగిన రెండవ క్రికెట్ టెస్టు నేడిక్కడ డ్రాగా ముగిసినది.

నేడు ఆఖరు రోజున లంచ్ తర్వాత 37 నిమిషాలు మాత్రమే ఆట ఆడేందుకు వీలైంది. ఆ తర్వాత వర్షం కారణంగా ఆటను ఆపివేశారు.

స్కోర్లు: ఇండియా 9 వికెట్లకు 218 పరుగులతో డిక్లేర్, వెస్టిండీస్—నాలుగు వికెట్లకు 41 పరుగులు.

మామూళ్ళకు చేయిజాపే పోస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు

న్యూఢిల్లీ, నవంబర్ 9— తంతి-తపాలా శాఖ ఉద్యోగులు "మామూళ్ళు" అడగడం తీసుకోవడం సాగిస్తే, సస్పెన్షన్ లేదా బర్తరఫ్‌వంటి తీవ్ర చర్యలకు గురికావలసి ఉంటుందని ప్రభుత్వం నేడు హెచ్చరించింది.

తంతి-తపాలాశాఖ ఉద్యోగులు ఎండుగు రోజులలో 'బక్షీస్'లు అడిగే సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. కమ్యూనికేషన్ల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. డి. శర్మ దీనిని చాలా తీవ్రమైనదిగా పరిగణిస్తున్నట్టు ఒక అధికార ప్రకటన వెలువడింది.

ఎక్కువమంది ఉద్యోగులు మామూళ్ళు అడగకుండా తమ ఉద్యోగాలను నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో మిక్కిలి శ్రద్ధ వహించే వారిని ప్రోత్సహించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

రాజ్యాంగం సవరణ బిల్లులో 13 క్లాజులపై చర్చపూర్తి

న్యూఢిల్లీ, నవంబర్ 9— రాజ్యాంగం 44 వ సవరణ బిల్లులో 59 క్లాజులకుగాను 13 క్లాజులపై నేడు రాజ్యసభ సమగ్ర పరిశీలనను పూర్తిచేసింది.

కాంగ్రెస్, ప్రతిపక్షసభ్యులు ప్రతిపాదించిన 50 సవరణలను ఉపసంహరించడమో, లేక మూజువాణీఓటుతో తిరస్కరించడమో జరిగింది.

పరిశీలన పూర్తయిన క్లాజులలో రాజ్యాంగం ఉపక్రమణికలో "సోషలిస్ట్, సెక్యులర్" అనే పదాలు చేర్చడం, ఆదేశిక సూత్రాలలో యాజమాన్యంలో కార్మికుల ప్రాతినిధ్యాన్ని చేర్చడం, ప్రాథమిక విధులపై కొత్త అధ్యాయం క్లాజులు కూడా వున్నాయి.

కొలుత భోజన విరామ సమయానికి ముందు సభ బిల్లు ప్రథమ పఠనాన్ని పూర్తిచేసింది. ఆ దశలో బిల్లుకు అనుకూలంగా 194 ఓట్లు రాగా ఎవరూ వ్యతిరేకించలేదు.

బిల్లును క్లాజువారీగా చర్చించడం రేపు సాయంత్రంకూడా కొనసాగుతుందని, అన్ని క్లాజులను ఒకేసారి ఓటింగుకు పెట్టడం జరుగుతుందని సభాధ్యక్షులు శ్రీ బి.డి. జట్టి ప్రకటించారు.

బిల్లుపై మూడు రోజుల సాధారణ చర్చకు మంత్రి శ్రీ గోఖలే జవాబిస్తూ, సవరణలను మరింత ప్రయోజనకరం చేసేందుకు ముఖ్యమైన తర్వాతి చర్చలు చేపట్టగలమని హామీఇచ్చారు.

దేశంలో న్యాయవ్యవస్థపై సమగ్రమైన సమీక్ష జరగాలని, ఆ వ్యవస్థను పునర్నిర్మించాలని శ్రీ గోఖలే కోరారు.

ఒరిస్సాలో అంధులు

కటక్, నవంబరు10—ఒరిస్సాలోని జనాభాలో పట్టణాలలో నివశిస్తున్న వారిలో దాదాపు రెండు శాతం, గ్రామాలలో నివశిస్తున్న వారిలో సుమారు 3.6 శాతం అంధులు వున్నారు.

కటక్‌లోని ఎస్.సి.బి. వైద్య కళాశాల కంటి చికిత్స విభాగం అధిపతి ప్రొఫెసర్ బి. రాజ్‌గురు నాయకత్వాన కంటివైద్యుల బృందం జరిపిననమూనా సర్వేలో ఈ విషయం వెల్లడైంది.

పట్టణ ప్రాంతాలలో2ా. 013మందిని పరీక్షచేయగా 415మంది, గ్రామాలలోని 86, 787 మందిని పరీక్షచేయగా 1284 మంది అంధులైనట్టు ఆ సర్వేలో వెల్లడైంది.

చెయిర్మన్ హువా "వ్యక్తి ఆరాధనకు" నాంది

పికింగ్, నవంబరు 9— మావో వారసుడుగా చైనా కమ్యూనిస్టుపార్టీ చైర్మన్ అయిన హువాకువో-ఫెంగ్ "వ్యక్తి ఆరాధనపై" "పీపుల్స్ డెయిలీ" మొదటి పేజీలో నేడు ప్రచురితమైన సంపాదకీయంలో నాందీప్రస్తావన జరిగింది.

మావో సతీమణి, చియాంగ్, మరి ముగ్గురు తీవ్రవాదులలో కూడిన "దుష్టచతుష్టయం" కాంక్షలకు వ్యతిరేకంగా "మావో స్వయంగా హువాను నాయకత్వానికి ఎంపిక చేసి శిక్షణ ఇచ్చారని" ఈ సంపాదకీయం పునరుద్ఘాటించింది.

మావో తన అవసానదశలో ఈ "దుష్టచతుష్టయాన్ని' నిర్మూలించి వేయవలసిందిగా హువాకు సలహా ఇచ్చారని ఈ సంపాదకీయం పేర్కొన్నది.

హాన్‌రాజవంశమూల పురుషుడైన లియుపాంగ్ చక్రవర్తి, తన అవసాన దశలో తన భార్య, మరి కొందరిలో కలసి "జాతికి ద్రోహంచేసి అధికారాన్ని అక్రమంగా కైవసం చేసుకోవడానికి" పథకం వేసినట్టు కనుగొన్నారన్న చారిత్రక గాథను, హువాకు మావో ఆ సందర్భంలో ఉదహరించినట్టుకూడా సంపాదకీయం పేర్కొన్నది.

సమకాలీన చైనా చరిత్రలో హువాకుగల "మహత్తర అనుభవాన్ని", జిల్లానుంచి జాతీయ స్థాయివరకు అన్ని స్థాయిలలో ఆయనకుగల పరిపాలనా సామర్థ్యాన్ని సంపాదకీయం ప్రస్తుతించింది.

"చైర్మన్ మావోపట్ల శిష్యరికం చేసిన హువా కువో-ఫెంగ్, అత్యంత ప్రతిభావంతుడైన మార్క్సిస్టు నాయకుడు. మొత్తం పార్టీ, దేశం నాయకత్వ బాధ్యతలను చేపట్టి, ప్రధానమైన, క్లిష్టమైన పార్టీ, ప్రభుత్వ సమస్యలను సవ్యంగా పరిష్కరించగల సామర్థ్యం ఆయనకు వున్నది".

"కామ్రేడ్ హువా ప్రజాస్వామిక పనిలో వ్యవహరిస్తాడు. నిగర్వి. అందరికీ అందుబాటులో వుండే వ్యక్తి. కలసి పనిచేసేట్టుగా కార్యకర్తలను సమైక్యపరచడంలో ఆయన సమర్థుడు. ప్రజలలో సన్నిహిత సంబంధాలు కలిగి వుంటారు. ప్రజాశ్రేయస్సు పట్ల ఆయనకు శ్రద్ధా సక్తులున్నాయి. ప్రజల పక్షాన అవంచలంగా నిలబడతాడు. ప్రజాశ్రేయస్సు కోసం ఆయన మనస్ఫూర్తిగా పనిచేస్తాడు. శ్రామికవర్గాలలో ఆయన తాదాత్మ్యం చెందాడు." అని సంపాదకీయం ఆయన గుణగణాలను వర్ణించింది.

హైదరాబాద్‌జిల్లాలో సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ కృషి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10—హైదరాబాద్ జిల్లాలోని ఎనిమిది పంచాయతీ సమితులలోను సహాయ మందజేయదగిన 21,252మంది సన్నకారు రైతులను, మగటు స్థాయి రైతులను, వ్యవసాయ కార్మికులను, సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థ అక్టోబరు ఆఖరు వరకు నిర్ణయించింది.

వారిలో 7,548మంది వ్యవసాయ కార్మికులకు, సన్నకారు రైతులకు, మగటుస్థాయి రైతులకు మధ్యకాలిక ఋణాలను, దీర్ఘకాలిక ఋణాలను ఆ సంస్థ ఇప్పటికే ఏర్పాట్లు చేసింది.

అక్టోబరు ఆఖరువరకు వారికి తీసుకుంటే ప్రధాన ప్రయోజనాలు చేకూరాయని ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ కె. ఆర్. వరమహంస చెప్పారు.

ఒక్కొక్కటి రెండువేల రూపాయలు ఖరీదుచేసే పాడిపశువులు 1,878 మంది వ్యక్తులకు లభించాయి. 2,150 మొదలు 2,400 రూపాయల ఖరీదు చేసే ఒక పొట్టేలు, 20 ఆడగొర్రెలు వున్నయూనిట్లు 1,038 మందికి లభించాయి. ఒక్కొక్కరికి 20 మేకలు చొప్పున 40 మంది వ్యక్తులకు లభించాయి. నైలాన్ వలలు, బైసికిళ్ళు, తట్టలవంటివాటినికొనేనిమిత్తంఒక్కొక్కరికి 700నుంచి వెయ్యిరూపాయలవరకు 143 మందికిలాన్లను లభించాయి.మూడేనివందల యూనిట్లు ఏడుగురు వ్యక్తులకు. 70 పంచర్పాలలో 1,279 మంది సన్నకారు రైతులు మగటుస్థాయి రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే ఎప్లు, ఎడ్ల బళ్ళు లభించాయి.

ఒక్కొక్కరికి 200 రూపాయలు సబ్సిడీగా ఇచ్చే పద్ధతిలో సన్నకారు రైతులు మగటుస్థాయి రైతుంసౌకర్యానికి 819 ప్రదర్శన క్షేత్రాలను నెలకొల్పడం జరిగింది. వ్యవసాయ పనులలో ఉపయోగించే నిమిత్తం ఒక్కొక్కరికి 100 రూపాయల విలువగల ఎరువులను పూర్తి సబ్సిడీపద్ధతిలో 1,392 మంది మగటుస్థాయి రైతులకు ఈ సంస్థ సప్లయిచేయించింది.

సహకార సంఘాలకు పంచాయతీలకు, వ్యక్తిగతంగా రైతులకు 251 వ్యవసాయ పరికరాలు, 12 మరనాగళ్ళు, 25 నుంచి 50 శాతం సబ్సిడీ పద్ధతిలో ఒక ట్రాక్టరు లభించాయి. చేలకు దున్నడానికి, 105 మంది రైతులకు సబ్సిడీ పద్ధతిలో 25 నుంచి 33.3 శాతం వరకు సహాయంకూడా లభించింది.

146 క్రొత్త బావుల త్రవ్వకానికి సన్నకారు రైతులకు, మగటుస్థాయి రైతులకు ఋణాలు లభించాయి. ముఖ్యంగా మెమ్మాల్లు తరగుటలు. వారికి తోడ్పడేందుకు 20 సామూహిక నీటిబావులు బావులు 174 మందికి లభించాయి.

60 పాతబావులను బాగుచేయించుకొనడానికి వ్యక్తిగతంగా రైతులకు ఋణాలు లభించాయి. వాటర్‌టాంక్‌లు, దానినుంచి చేలకు నీరు సరఫరాచేసే గొట్టాల నిర్మాణానికి సన్నకారు రైతు ఒకరికి ఋణం లభించింది.

తూప్రు హైదరాబాద్ తాలూకా తుర్కయంజల్, ఘటకేశ్వర్‌లలోను, మెర్చల్ తాలూకా పూడూరు గ్రామంలోను వ్యవసాయదారుల సేవా సహకార సంఘాలు మూడింటిని నమోదు చేయించడానికి ఈ సంస్థ సహాయపడింది. మెర్చల్ తాలూకా షమీర్‌పేట, పట్టాన్ హైదరాబాద్ తాలూకా పాల్మాకొల్లు గ్రామాలలో మరి రెండు సహకార సంఘాల నమోదు పనిజరుగుతున్నది. మరి మూడు సహకార సంఘాలనమోదు చేసే ప్రతిపాదనలు కలవు.

ఇట్టి సహాయ కార్యక్రమాలు,నిర్వహణ ఖర్చులకు ఈ సంస్థ ఇంతవరకు 42.47 లక్షల రూపాయలు వ్యయం చేసింది. అయితే ప్రణాళిక కాలంలో సన్నకారురైతుల అభివృద్ధి సంస్థలలో దేశంలో మరి ఏసంస్థ ఇంతవరకు ఇంత అధికమొత్తం చెల్చించి వుండలేదు.

ఆంధ్రప్రదేశ్ ద్విదశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవంబరులో 1,901 మంది ప్రయోజనానికి 41.7 లక్షల రూపాయలు ఋణాలుగా మంజూరు చేయాలని ఈ సంస్థ సంకల్పించింది.

మోటారుసైకిలు నడిపేవారు శిరస్త్రాణం ధరించాలన్న నిబంధన

సగరంలో వచ్చే జనవరినుంచి అమలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు10—మోటారు సైకిళ్ళు నడిపేవారు ఉక్కు శిరస్త్రాణాలను నిర్బంధంగా ధరించాలన్న నిబంధనను వచ్చే జనవరి నెల నుంచి అమలు జరుపనున్నట్టు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె. రామచంద్రారెడ్డి ప్రకటించారు.

సైకిలు రిక్షాలు నడుపుకుని ఎంత మంది బ్రతుకుతున్నారు? వారి యజమానులు ఎంత మంది ఉన్నారు? అనే జాబితాను రూపొందించి, ఇందులోకి నేరస్తులు ప్రవేశించకుండా చూసే నిమిత్తం సైకిల్ రిక్షాల రిజిస్ట్రేషన్ పద్ధతి కూడా ప్రారంభించనున్నట్టు శ్రీ రామచంద్రారెడ్డి నిన్న సాయంత్రం ఇక్కడి పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

తెలుగుభాషా వాఙ్మయాలకు శ్రీ త్రిపురనేని, శ్రీ వేటూరి సేవలు

—హైదరాబాదు సభలో నివాళి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 10— తమ రచనల ద్వారా, పరిశోధనల ద్వారా తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన రవి వండితులు, సివయుగ వైతాళికులు శ్రీయుతులు త్రిపురనేని రామస్వామి చౌదరి, వేటూరి ప్రభాకరశాస్త్రి సేవలను పలువురు వక్తలు కొనియాడి, వారికి నివాళులర్పించారు.

రాష్ట్ర సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో ఇక్కడి శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో జరిగిన సంస్మరణ సభలో శ్రీ త్రిపురనేని రామస్వామిచౌదరి సాహితీ జీవితాన్ని డాక్టర్ ఆచార్యేంద్ర తన ప్రసంగంలో వివరించారు. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి జీవితవిశేషాలను శ్రీ సచ్చిదానంద మూర్తి వివరించారు.

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ అప్పల సాయిబిరావు గారు అధ్యక్షత వహించారు.

ఈ ఇద్దరు రచయితలు చేసిన పరిశోధనలు మార్గదర్శకమైనవని జస్టిస్ సాంబశివరావు అన్నారు. అయన తన ప్రసంగం కొనసాగిస్తూ తరతరాల బంధాలలో నుంచి విశాల విశ్వంలోకి రాగలమని, విజ్ఞాన వీధిలో పాదం పెట్టడానికి అనువుగా వారి అలోచనలు కొనసాగినాయని. తర్వాత సాహిత్యానికి ఆ ఇద్దరు మహాపండితులు ఎనలేని సేవ చేసి, మార్గదర్శకులైనారని, వారి భాషలో తెలుగు తనం పుట్టినదనుకున్నదని చెప్పారు. వారు వానికి శ్రీ త్రిపురనేని లేకపోతే "శ్రీశ్రీ" లేడని, తర్వాతి సాహిత్యం లేదని కూడా అయన వివరించారు. సంప్రదాయ, ఛందోబద్ధ సాహిత్య యుగాలకు వారు "వారధి" వంటివారని జస్టిస్ సాంబశివరావు అభివర్ణించి, తెలుగువారికి పనికివచ్చే వస్తువునే ఎంచుకొని తెలుగు సాహిత్యలోకంలో వారు ధ్రువతారలైనారనికూడా అయన పేర్కొన్నారు.

దీనిమీద సభలో చూపవుణ్ణి దర్శించి, ఆంధ్ర జాతికి స్ఫూర్తిని ప్రసాదించిన "మహాకవియిద్దరు" శ్రీ త్రిపురనేని అని శ్రీ ఆచార్యేంద్ర తన ప్రసంగంలో అభివర్ణించారు. కేవలం సంస్కరణాభిలాషిగా కాకుండా లక్ష్య. ప్రాచ్యాంధ్రద్వేషి కాదని, అయన నాస్తికుడు కూడా కాదని శ్రీ ఆచార్యేంద్ర వివరించారు. అయన ప్రాసిన ప్రతి పద్యం నయాగరా జలపాతం వంటిదని, సెగలు రేపే లావాలాంటిదని శ్రీ ఆచార్యేంద్ర అభివర్ణించారు. తర్కబలం, అపారణ చేదశక్తి, మానవతావాదం మూ

దశాబ్దాలుగా వెనుకబడి వున్న అక్కిరెడ్డిగూడెం సాధించిన ప్రగతి

అక్కిరెడ్డిగూడెం కృష్ణాజిల్లా నూజివీడు తాలూకాలోని ఒక చిన్న గ్రామం. ఆ గ్రామం విజయవాడకు సుమారు 67 కిలోమీటర్ల దూరంలో వుంది. ఆ గ్రామ జనాభా 1500 కంటె తక్కువ. ఆ గ్రామం వెళ్ళాలంటే నూజివీడు-తిరువూరు రోడ్డు నుంచి చీలే కచ్చా రోడ్డుపై 10 కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయవలసి వుంటుంది. ఆరోజ్జి అంతా గోతులు, దుమ్ముతో ప్రయాణానికి అనుకూలంగా వుండదు.

అటువంటి గ్రామానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయడంవల్ల, ప్రజలు మరియు వ్యక్తులు ఒక ఖండసారి చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో, అక్కిరెడ్డిగూడెం గ్రామ జీవిత విధానంలో చెప్పుకోదగిన మార్పులు వచ్చాయి.

దాదాపు 14 సంవత్సరాలక్రితమే ఆ గ్రామానికి విద్యుత్ సరఫరా జరిగింది. గోట్టపు బావులు త్రవ్వడం ద్వారా భూగర్భ జలాన్ని వెలికితీసి, ఆ గ్రామ ప్రజలు పరిధాన్యమే గాక, పొగాకు, మిర్చి రేడుశనగ వంటలు పండించసాగారు. అయితే, చెరకు పండించడం ప్రారంభించిన తదనంతరమే వ్యవసాయదారులు సౌభాగ్యం రుచిచూడడం ప్రారంభించారు. మార్కెట్టులో ధరలు ఎల్లప్పుడు తమకు అనుకూలంగా వుంటూ వుండటం కారణంగా, పొగాకు, మిర్చి పండించినంత కాలం తమ ఆదాయంపట్ల వ్యవసాయదారులకు నమ్మకం లేకుండా వుండేది.

గ్రామాన్ని అనుకొనే ఖండసారి చక్కెర ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంవల్ల చెరకు

స్టేట్ బ్యాంక్ బ్రాంచి ప్రారంభోత్సవం : శ్రీ చనమోలు వెంకట్రావు

మార్కెటింగ్ సమస్య లేకుండా పోయింది. పైగా చెరకు సాగు చేయడం చాలా సులభం.

ఆ ఫ్యాక్టరీని స్థాపించినకొన్నవారు ఏడు సంవత్సరాల క్రితం ఆ గ్రామం వెళ్ళి పరిశీలించిన అక్కిరెడ్డిగూడెం గ్రామం నప్పుడు, ఆ గ్రామంలో ఏడు ఎకరాలలో మాత్రమే చెరకు సేసివుంది. 55 కిలోమీటర్ల దూరంలో వున్న ఖండసారి ఫ్యాక్టరీకి సప్లయి చేద్దామనే దృష్టితో ఒక రైతు చెరకు వేయడం జరిగింది. భూగర్భజలం సమృద్ధిగా వుండటం, ఆ నీటిని తోడటంలో తోడ్పడడానికి విద్యుచ్ఛక్తి సౌకర్యం వుండటంవల్ల ఆ ప్రాంతంలో చెరకు పండించడం సాధ్యమని ఆ ఫ్యాక్టరీ నిర్వాహకులు అభిప్రాయపడ్డారు.

ఆ ప్రాంతంలో చెరకు సాగు చెందుతుంటే అక్కిరెడ్డిగూడెం ఖండసారి చక్కెర ఫ్యాక్టరీ ఒక ఏజెంటుగా పని చేసింది.

చెరకు పంట వేయడంలో పొరుగున వున్న నూరేపల్లి, రమణక్కపేట, దిగవల్లి, గోగులంపాడు గ్రామాలు ఏ మాత్రం వెనుకబడలేదు. నూజివీడు, విజయవాడలలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచీలు ఆ గ్రామాలకు ఆర్థిక సహాయం విస్తరింపజేసినందుకు వాటికి కృతజ్ఞతలు తెలియజేయవలసివస్తుంది.

ఆ ప్రాంతంలో చెరకు సాగు ప్రధాన మైనదంతంలో, ఆ ప్రాంతంలోని చెరకు అరవడానికి అక్కిరెడ్డిగూడెంకు 8 కిలోమీటర్ల దూరంలోనే వున్న చక్కపల్లి గ్రామంలోని మరొక ఖండసారి ఫ్యాక్టరీ చెలిసింది.

దెల్లా ప్రాంతంలోని ఏ గ్రామంలో పోల్చిచూచినా అక్కిరెడ్డిగూడెం గ్రామం



నేటి నుంచి ప్రారంభమవుతున్న స్టేట్ బ్యాంక్ బ్రాంచి కార్యాలయ భవనం

ప్రజలే చెప్పుకో చెబుతున్నారు.

అక్కిరెడ్డిగూడెం మూడు కిలోమీటర్ల దూరంలో రమణక్కపేటవద్ద కంకరక్వారీ వున్నప్పటికీ, దాదాపు తరతరాలు అయిదు సంవత్సరాలలో పట్టి గుడెనెం గ్రామంలోని పురాతన దేవాలయాన్ని ఇడిగా ఆ గ్రామంలోని పేదప్రజలు రాళ్ళరోళ్ళ స్థానంలో చెప్పుకోగా తరతరాలు ఇళ్ళ ప్రదేశానికి రగిగెంది. మిగిలిన కాలంలో చెరకు నాటడం, చెరకు సరఫరాచేయడం వ్యవసాయ కార్యక్రమంలో పాల్గొంటారు.

ఆ ఫ్యాక్టరీ నిర్మాణానికి అయిన 10 కోట్ల రూపాయల ఖర్చులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొంత ఆర్థిక సహాయం చేసింది. ఫ్యాక్టరీ యాజమాన్యం పోటీపడి వ్యవసాయదారులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూజివీడు బ్రాంచి వైపులకు పంటలపై ఋణాలను కూడా ఇస్తున్నది.

ఆ ప్రాంతంలో రోడ్డు అభివృద్ధికి కొనుగోలు పన్ను ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని కేటాయించడానికి గ్రామస్థులు అంగీకరించింది. తమ్మిలేరు నుంచి కాలువ తవ్వడం ద్వారా నూజివీడు-తిరువూరు రహదారి నుంచి చీలే రోడ్డును చంగవల్లి వరకు పొడిగించినట్లయితే, నూజివీడు చింతలపూడి (పశ్చిమ గోదావరి జిల్లా) మధ్య దూరం 50 కిలోమీటర్లవరకు తగ్గించవచ్చు. ప్రయాణకాలం కూడా రెండు గంటలు తగ్గుతుంది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిని ఏర్పాటుచేయడం ఆ ప్రాంత ప్రజలకు వాస్తవంగా ఒక చరిత్రాత్మకం అంటే, ప్రస్తుతం ఆ ప్రాంత ప్రజలు నూజివీడు బ్రాంచి నుంచి ఆర్థిక సౌకర్యాలను పొందగలుగుతున్నారు. ఆ ప్రాంతంలో ఇప్పుడు మరిన్ని గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి అవకాశాలు ఏర్పడుతున్నాయి. కొత్త పరిశ్రమ, పాతపరిశ్రమలు విస్తరణ ఏర్పాటు చేయవచ్చు. ఆ ప్రాంతప్రజలలో పొదుపు చేసుకొనే అలవాటు కూడా అభివృద్ధి చెందుతుంది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అక్కిరెడ్డిగూడెం బ్రాంచి

గౌ॥ మంత్రివర్యులు శ్రీ చనమోలు వెంకట్రావుగారిచే ప్రారంభించు సమయమున హృదయపూర్వక స్వాగతం.

శ్రీనివాసా ఆగ్రో ఇండస్ట్రీస్, & గాయత్రీ ఖండసారి షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్,

అక్కిరెడ్డిగూడెం. ఫోను: 25 & 26

చక్కపల్లి. ఫోను: 34 & 35

ఆఫీసు: సుందరం ఇండస్ట్రీస్ యెదురుగా బందరు రోడ్డు. లబ్బీపేట, విజయవాడ 520 010. ఫోను: 73779 & 62026.

శుభాభినందనలతో

ఫోన్లు: షో రూమ్ : 75281
వర్క్స్ అండ్ ఆఫీసు : 84-52
ఇల్లు : 84-30

కృష్ణా ఇంజనీరింగు వర్క్స్

ఇంజనీర్స్ అండ్ ఫౌండర్స్

మాన్యుఫాక్చరర్సు ఆఫ్ : హోండ్‌పంప్స్. బాల్ బేరింగ్ స్లమ్మార్ బ్లాక్స్. డిస్ ఇన్‌టిగ్రేటర్స్. కాస్ట్ ఐరన్ పాన్స్. ఖండసారి క్రిష్టలైజర్ పాట్స్ అండ్ చిల్ రోల్స్.

షో రూమ్ : బాలకృష్ణా మార్కెట్ బాబూ రాజేంద్రప్రసాద్ రోడ్డు విజయవాడ-520 001

వర్క్స్ అండ్ ఆఫీసు : తాతావురపు — యెనికేపాడు (వయా) రామవరప్పాడు-521108 (విజయవాడ)

శుభాకాంక్షలతో

ఫోన్: 84-48.

సి. హెచ్. రామారావు,

ఇండియన్ ఆయిల్ డీలరు

రామవరప్పాడు, విజయవాడ-5.

శుభాభినందనలతో

ఫోన్ : హనుమాన్ జంక్షన్ 64

శ్రీ కృష్ణా ఖండసారి షుగర్ అండ్ గర్ మిల్స్

బొమ్ములూరు

(వయా) హనుమాన్ జంక్షన్, కృష్ణా జిల్లా

శుభాకాంక్షలతో

దేవేందర్ ఖండసారి వుద్యోగ్,

ఫ్యాక్టరీ : మర్రిబందం, పోస్టు: సీతారామపురం, వయా హనుమాన్ జంక్షన్, నూజివీడు తాలూకా.

ఫోన్ : 79 హనుమాన్ జంక్షన్

ఆఫీసు : ముక్తియార్‌గంజ్, హైద్రాబాద్-500 012.

ఫోను : 42917 : రెసి 015-467 (మిట్టల్)

అభినందనలతో

Phones : 74344 Shop
74765 Resi

ది అమృత్ ఇంజనీరింగ్ కంపెనీ,

Stockists for SKF & NBC Bearings, Fenner V Belts.

Convent Street, Vijayawada-1.

హార్దికాభినందనలతో Phones : 73674 Shop 77655 Resi.

సర్కార్స్ లక్ష్మి మిల్లు స్టోర్స్

కాన్వెంటు వీధి, విజయవాడ

ఖండసారి షుగర్ ఫ్యాక్టరీలకు కావలసిన క్లీనర్ మైల్డ్ గేటు వాల్వులు, సర్వీసు వైపులు కావలసిన రబ్బరు లైనింగ్ వాల్వులు. సెంట్రీ ఫ్యూగల్ కాపర్ షెడ్లు వగైరా రెడీ స్టాకు మరియు లభించును.

అభినందనలతో

నారాయణప్రసాద్ ఎలక్ట్రికల్ వర్క్స్

విజయవాడ-7

ప్రత్యేకమైన అనుభవము, అర్హతలు పొందిన ఇంజనీర్లు, నిపుణులతో అధునాతనమైన శాస్త్రీయ పద్ధతులతో HT మరియు LT. విద్యుత్ పరికరములు, కర్మాగారములు ఏర్పరచుట మా ప్రత్యేకత.

శుభాకాంక్షలతో

శ్రీ పూర్ణ ఐరన్, హార్డ్‌వేర్ అండ్ జనరల్ స్టోర్స్,

ప్రొప్రైటర్: రాజ పూర్ణ బసవయ్య

మెయిన్ రోడ్ :: నూజివీడు :: కృష్ణాజిల్లా.

శుభాకాంక్షలతో

అక్కిరెడ్డిగూడెం బ్రాంచి ప్రారంభ సమయమున

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి, ఆ ప్రాంత రైతు సోదరులకు, వాణిజ్యవేత్తలకు, పారిశ్రామిక వేత్తలకు

మా శుభాభినందనలు

గుర్రం శ్రీరాములు, గార్లపాటి ఆంజనేయులు & కంపెనీ,

ఖండసారి కమీషన్ ఏజెంట్సు,

గుంటూరు ఫోన్ : 20342

హార్దికాభినందనలతో

జయదేవ్ ఫుడ్ ప్రొడక్ట్స్

చక్కపల్లి, నూజివీడు తాలూకా, కృష్ణా జిల్లా

చేనేజింగ్ పార్టనర్ : కె. వి. పంపతిరావు

అభినందనలతో

యస్. చంద్రమౌళీశ్వరరావు

ప్రొప్రయిటరు :

కోరమాండల్ రెఫ్రాక్టరీస్ కంపెనీ మరియు సర్వోదయ రిఫ్రాక్టరీస్

భీమడోలు: పశ్చిమ గోదావరి జిల్లా

ఆంధ్రప్రదేశ్ లో

Pioneers in Refractories in Andhra Pradesh

అభినందనలతో ఫోను: 34

శ్రీ బాలాజీ ఐరన్ & హార్డ్‌వేర్ స్టోర్స్

ప్రొప్రైటర్: మాడుపల్లి వెంకటేశ్వరరావు

నూజివీడు, కృష్ణాజిల్లా.

శుభాకాంక్షలతో

ఫోన్ : 74269 టౌన్
86-414 అలోనగర్

గ్రామ్స్ : PRECISION

శ్రీ దుర్గా డీసెల్ హౌస్

స్థాపితం : 1956

ఆథరైజ్డ్ మైకో-బాష్ సర్వీస్ సెంటర్

గోపాలరెడ్డి రోడ్ : విజయవాడ-520 002.

అన్ని కంపెనీల లారీ, ట్రాక్టర్, వేన్, జీప్, మెర్సిడీస్ డంపర్, లాంచి, ఎయిర్ కంప్రెసర్, జనరేటర్ల మైకో బాష్ పంపులు, డిస్ట్రిబ్యూటర్ పంపులు, సి. ఎ. వి. రోటరీ పంపులు రిపేరింగ్, అడుగుదల తక్కువగా వున్న నాజిల్సు రీ కండిషనింగ్ చేయుచున్నాము.

మైకో కంపెనీవారి ఎలిమెంట్సు, డెలివరి వాల్వులు, నాజిల్సు, డీసెల్ మరియు ఇంజన్ ఆయిల్ ఫిల్టర్సు, స్పార్కు ప్లగ్గులు మా వద్ద లభించును.

అభినందనలతో

యస్. మధుసూధనరావు, B.E.,

ఇండియన్ ఆయిల్ డీలర్, నూజివీడు

మరియు మధు ఆగ్రో సర్వీస్ సెంటర్,

చిన్నవుర్రు.

హార్దికాభినందనలతో

సోలవరపు నరసింహారావు అండ్ కె. వి. వి. అప్పారావు,

చెరకు మరియు వ్యవసాయ ఉత్పత్తిదారులు

అక్కిరెడ్డిగూడెం, నూజివీడు తాలూకా, కృష్ణా జిల్లా.

శుభాభినందనలతో

గెల్లి కృష్ణమూర్తి బ్రదర్స్ ఐరన్ కంపెనీ

ఫోన్స్ : Shop : 61269. 75624. Resi. 75629. అండ్ 77075.

ఐరన్ మరియు హార్డ్‌వేర్ వ్యాపారస్తులు

కాటా కంపెనీవారి డీలర్లు :

కార్పోరేషన్ యూనివర్సల్ లిమిటెడ్, మద్రాసు మరియు జాన్‌బేకర్ అండ్ సన్స్, బొంబాయి వారి రిజిస్టర్డ్ స్టాకిస్టులు.

శుభాభినందనలతో

ఫోన్స్: Shop 56
Resi. 77

పేర్ల సోమేశ్వరరావు అండ్ సన్స్,

డీలర్స్ : బిస్కెట్ మరియు మెట్టూరు మిల్లు పత్రములు.

నూజివీడు, కృష్ణా జిల్లా

అభినందనలతో

ఫోన్ : హనుమాన్ జంక్షన్ 64

శ్రీ కృష్ణా ఖండసారి షుగర్ అండ్ గర్ మిల్స్

బొమ్ములూరు

(వయా) హనుమాన్ జంక్షన్, కృష్ణా జిల్లా

అభినందనలతో

స్టాండర్డ్ ఏజెన్సీస్

ఫోన్సు : Shop 77080. Resi 73772 అండ్ 61778.

ఆథరైజ్డ్ స్టాకిస్టు ఆఫ్ : చార్‌మినార్ ఎ. సి. షీట్స్ అండ్ పైప్స్.

ప్రకాశం రోడ్. గవర్నరుపేట. విజయవాడ-2.

హార్దికాభినందనలతో

ఫోను. ఆఫీసు : 73431
ఇల్లు . 76105

శేఖర్ అండ్ రావ్,

ఎలక్ట్రికల్ డీలర్సు.

కాన్వెంటు వీధి, విజయవాడ — 520 001

శుభాకాంక్షలతో

ఫోన్ : 22, సత్తెనపల్లి

హనుమాన్ ఖండసారి షుగర్స్ ప్రైవేట్ లిమిటెడ్

పోస్టు ముప్పాళ్ళ, సత్తెనపల్లి తాలూకా, గుంటూరు జిల్లా

రు5,000లు విలువగల బహుమతులు గెలవండి_ఎంట్రీఫీజు లేదు

సహాయమునకు 42 మొత్తమగల నమూనా.

3	18	15	6
13	8	9	12
10	11	14	7
16	5	4	17

మొదటి బహుమతి : (1) టెలివిజన్ సెట్టు
రెండవ బహుమతి: (1) సేవింగ్ కార్డరు లేక ఆటోమేటిక్ కెమెరా. మూడవ కన్సోలేషన్ బహుమతులు: (150) 4 బ్యాండ్ ఆల్ వరల్డు విక్టర్ ట్రాన్సిస్టర్ సెట్ ధర రు. 265/_లో సగం ధర. ప్రమోటర్ల తీర్మానం శాయమైనది. మొట్టమొదటగా చేరిన ఎంట్రీకి రు 101/_ బహుమతిగా ఇవ్వబడును. మీద చేయవలసిందిః తెల్ల కాగితంపై పదహారుభాగీగరులనునమూనాలో ఉన్నవిధంగా తయారుచేసి 4(నాలుగు)నుంచి 19 (పంతొమ్మిది) వరకుగల అంకెలను ఒకేసారి ఉపయోగించి నిలువుగా,అడ్డంగా,అయిమూలగా ఎటుకూడినా మొత్తం 46 (నలుబది ఆరు) వచ్చునట్లు అమర్చాలి. ఫలితాలు ప్రకటించబడిన వెంటనే బహుమతి గెలిచినవారు ఆయా బహుమతులకు పోస్టేజీ. ప్యాకింగ్ ఫీజు చెల్లించాలి. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. అన్ని వివరణలు ఢిల్లీ జూరిస్ డిక్షన్‌లోనే.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 24_11_1976.

NEW YORK TRADERS (A) New Seelampur, DELHI-110 153

చిత్తూరుజిల్లా గ్రామంలో 340 వేసెక్టమీ ఆపరేషన్లు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, నవంబరు 10—చిత్తూరు జిల్లా బంగారుపాళెంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో గత సెప్టెంబరు 16వ తేదీన ప్రారంభమయిన కుటుంబనియంత్రణ శిబిరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎల్.వెంకటరెడ్డి ఇంతవరకు 340 శస్త్ర చికిత్సలను నిర్వహించారు. సెప్టెంబరుమాసంలో 183 ఆపరేషన్లు, మిగిలినవి గత మాసంలో జరిగాయి. ఈ శిబిరాన్ని కొనసాగించ గలమని డాక్టర్ వెంకటరెడ్డి చెప్పారు.

పార్టీ పతాకాన్ని ముంజేతి మీద వచ్చు పొడిపించుకోవలసిందని తమను నిర్బంధం చేసినట్టుగా అన్నా డి. ఎం. కె. నుంచి నిష్క్రమించిన వారు చేసిన ప్రకటన నిజంకాదని తమిళనాడు గవర్నర్ శ్రీ పాండ్యన్ ఖండించినట్టు మద్రాసు వార్త.



కొత్తగూడెం నుంచి మణుగూరు బొగ్గుగనులకు ఆర్. టి. సి. బస్సు సర్వీసులు శాసన మండలి సభ్యులు శ్రీ లోటకూరి వెంకటప్పయ్య ప్రారంభించినప్పటి ఫొటో

విశాఖపట్నం కాలిబాటలపైని ఆక్రమణల తొలగింపు

—మునిసిపల్ అధికారుల చర్య

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబర్ 10— విశాఖపట్నం కాలి బాటలపైన ఇతర ముఖ్యమైన రోడ్ల మార్జిన్లలోను వున్న చిన్న వ్యాపారుల ఆక్రమణలను తొలగించడానికి స్థానిక మునిసిపల్ అధికారులు చర్యలు గైకొంటున్నారు.

సాయుధ రిజర్వు పోలీసులు వీరి కృషికి దోహదం చేస్తున్నారు.

మునిసిపల్ సిబ్బంది సాయుధ రిజర్వు పోలీసులు ఇక్కడ హర్బర్ మార్కెట్ సమీపంలోని కాలిబాటలపై విస్తరించివున్నదుకాణాలను తొలగించారు. పోలీసులు ఈ వ్యాపారస్తుల సామగ్రినిజప్తపరచుకున్నారు.

పోలీసుల రాకను గమనించి కొంతమంది వర్తకులు తమ వస్తువులతో పారిపోయారు. ఈ వినోదం చూడడానికి పెక్కు మంది ప్రజలు మెయిన్ రోడ్డులోని వివిధ కూడలి స్థానాలలో గుమికూడారు. కాలిబాటల రోడ్డుమార్జిన్లపైనుండే ఆక్రమణలు శాశ్వతంగా అదృశ్యమయ్యేవరకు ఈ ఉద్యమం కొనసాగుతుందని మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ తెలియచేశారు.

రాజులగురవాయపల్లి హత్య కేసులో 8 మందికి యావజ్జీవ శిక్ష

కడప, నవంబరు 10—కడప (ప్రిన్సిపల్) జిల్లా సెషన్సుజడ్జి శ్రీ జి. రాధాకృష్ణ గత వారంలో రాజులగురవాయపల్లి గ్రామం సర్పంచ్ అళ్ళపల్లిరెడ్డికి, మరి ఏడుగురికి నిన్న నవంబరు మూడవ తేదీన అదే గ్రామంలో ఒక భూమి తగాదా కారణంగా జరిగిన రాజుల జయరామిరెడ్డి హత్య సందర్భంగా యావజ్జీవ కారాగార శిక్షలు విధించారు.

మృతుడు ఒక భూమితగాదాలో మొదటి ముద్దాయికి వ్యతిరేకంగా పని చేస్తున్నాడని అతనికి రెండవ, మూడవ నాల్గవ ముద్దాయిలలో పాత కక్షలు వున్నవని ప్రాసిక్యూషన్‌లో పేర్కొన్నారు.

జమ్మలమడుగు తాలూకా ముద్దనూరు పోలీసులు ఈ హత్యగురించి విచారణ జరిపి నిందితులపై కేసు పెట్టారు.

ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో నిర్వహించే నాటక ప్రదర్శన లన్నింటికీ వినోదపు పన్ను మినహాయించాలని అధికారులను కోరుతూ మరాఠీ నాట్య పరిషత్ తీర్మానించినట్టు న్యూఢిల్లీ వార్త.

అటవీ శాఖ

తే 31_3_77 నాటికి అంతమగు 1976_77 లో ఆంధ్రప్రదేశ్ అటవీశాఖకు అవసరమైన సుమారు 150_250 మెట్రిక్ టన్నుల ముళ్ళ తంతి లేక తీగ (బార్బుడు వైరు) సప్లయి చేయుటకు సీలు వేయబడిన టెండర్లు కోరడమైనది.

నిర్ణీత నమూనాలో టెండరు ఫారమును నింపి కవరుపై ఆంధ్రప్రదేశ్ అటవీశాఖకు అవసరమైన ముళ్ళ తంతి లేక తీగ (బార్బుడు వైరు) సప్లయి కొరకు టెండరు అని బ్రాసి శ్రీ డి. వి. సుబ్బారావు, ఐ. ఎఫ్. ఎస్. అడిషనల్ చీఫ్ కన్సర్వేటరు ఆఫ్ ఫారెస్ట్సు_1. ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్_500 004 వారికి తే 23_11_76 వి మంగళవారము మధ్యాహ్నం 2_00గంటల వరకు చేరునట్లుగా పంపవలెను. నిర్ణీత సమయం తరువాత అందిన టెండర్లు అంగీకరించబడవు.

టెండరు ఫారములు కంట్రాక్టు వరతులు అవసరమైన ముళ్ళతంతి లేక తీగ (బార్బుడు వైరు) వివరములు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు హైదరాబాదు _500 004 వారి నుండి రు. 10_30 పైసల మూల్యము చెల్లించి పొందవచ్చును.

[సం] టి. వి. సుబ్బారావు,
అదనపు అటవీ ముఖ్య సంరక్షణాధికారి_1
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

1801/Advt/76/6_11_76.

నాణ్యమైన వస్తువులు చౌక ధరలకు సప్లై

సూపర్‌బజార్లకు మంత్రి శ్రీ హనుమయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, నవంబరు 10 కాకినాడలోని మునిసిపల్ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా స్థానిక మునిసిపల్ ఆఫీసు ఆవరణలో ఏర్పాటు చేసిన సూపర్ బజార్ సేల్స్‌డిపోను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య నిన్న ప్రారంభోత్సవంచేస్తూ ఈ (సూపర్‌బజారు) సేల్స్‌డిపో నిర్వహణ వ్యవహారాలు సాఫీగాను, జయప్రదంగాను సాగడానికి దీక్షతో కృషిచేయాలని మునిసిపల్ ఉద్యోగులను ఉద్బోధించారు.

సూపర్‌బజారులోని వస్తువుల అమ్మకాలు కంట్రోలు ధరలకన్నా చౌకరేట్లలో వుండడం అవసరం అని ఆయనఅన్నారు. వీటిద్వారా సప్లై అయ్యే వస్తువులు నాణ్యమైనవిగా వుండాలని ఆయన చెప్పారు. జీవితావసర వస్తువులను అధిక ధరలకు అమ్మడానికి వాటిని అక్రమంగా నిల్వ చేసేవారిపై కఠిన చర్యలు గైకొడం జరుగుతుందని మంత్రి శ్రీ హనుమయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అధ్యక్షత వహిస్తూ ఉద్యోగులు తాము నిస్వార్థసేవకు అంకితమైనామన్న భావాన్ని పెంపొందించుకోవాలని ప్రజల పట్ల గౌరవమర్యాదలతో వ్యవహరించాలని అన్నారు.

సూపర్‌బజార్ల అధికారులు ఉత్పత్తి కేంద్రాల వద్ద జీవితావసర వస్తువులను మాత్రం ఖరీదుచేసి వాటిని ప్రజలకు చౌకధరలకు సప్లయి చేయాలని ఆయన సూచించారు.

తొలుత సూపర్ కమిటీ చైర్మన్ శ్రీ ఎన్. పార్థసారథి అతిథులకు సభికులకు స్వాగతంచెప్పి నివేదికను చదివారు.

తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు శ్రీ యు. వి. రామచంద్రరావు మాట్లాడుతూ కంట్రోలు వస్తువులను మాత్రమే ఖరీదుచేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు.

ప్రతి వస్తువును సూపర్‌బజార్‌లోకొంటేనే అవి సార్థకమవుతాయని అన్నారు. శ్రీ కె. డి.వి. ప్రసాదరావు వందన సమర్పణ చేశారు.

ఈ సూపర్‌బజార్ సేల్స్‌డిపో ప్రారంభోత్సవానికి హాజరైన ప్రముఖులలో సర్వశ్రీ ఎం.ఆర్.డీన్ (ఎం.ఎల్.ఎ., విశాఖపట్నం సూపర్‌బజార్ కమిటీ చైర్మన్), పి.నాగేంద్రదేవి, శ్రీమతి ఉదయలాదేవి, టి. రత్నబాయి (శాసనసభ్యులు)కలరు.

జిల్లా మార్కెటింగ్ సంఘాలరద్దు తగదు

రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 10—జిల్లా మార్కెటింగ్ సంఘాలను రద్దుచేయరాదని ఇక్కడ సమావేశమైన జిల్లా మార్కెటింగ్ సంఘాల అధ్యక్షుల సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

సంఘాల వివిధ సమస్యలను ముఖ్యమంత్రి, సహకారశాఖ మంత్రి దృష్టికి తెచ్చేందుకు ఆగస్టు నెలలో ఇవ్వబడిన సంఘాన్ని సమావేశం నియమించింది.

జిల్లా మార్కెటింగ్ సంఘాలను రద్దు చేయాలన్న ప్రతిపాదనను విడనాడవలసిందని, ఈ సంఘాలను కొనసాగించాలని కోరుతూ కర్నూలు జిల్లా మార్కెటింగ్ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. శేషన్న, నిజామాబాదు డి.సి.ఎం.ఎస్. అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎల్. నారాయణ, ఒంగోలు డి.సి.ఎం.ఎస్. అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వర రెడ్డి, శ్రీ రామకృష్ణారెడ్డి (మహబూబ్ నగర్), శ్రీ ఎ. సూర్యనారాయణరావు (కృష్ణా) ప్రసంగించారు.

మార్కెటింగ్ సంఘాలు ఎదుర్కొంటున్న మరి పెక్కు సమస్యలపై కూడా సమావేశం తీర్మానాలు ఆమోదించింది. గుంటూరు జిల్లా మార్కెటింగ్ సంఘం అధ్యక్షుడు శ్రీ పుల్లెల దశరథరామయ్య సమావేశానికి అధ్యక్షత వహించారు.

—సమాచార్

కాకతీయ యూనివర్సిటీ మొదటి రిజిస్ట్రార్‌గా డాక్టర్ ఎస్. లక్ష్మణరావు

హైదరాబాద్, నవంబర్ 10—విజయవాడలోని ఎస్.ఆర్.ఆర్., సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. లక్ష్మణరావు కాకతీయ విశ్వవిద్యాలయం మొదటి రిజిస్ట్రార్‌గా నియమితులయినారు. ఆ యూనివర్సిటీ ఛాన్సలర్ హోదాలో గవర్నర్ ఈ నియామకం చేశారు. డాక్టర్ లక్ష్మణరావు ఆ పదవీ బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి రెండు సంవత్సరాలు ఈ ఉద్యోగ అమలో వుంటుంది.

సమైక్యంగా కృషిచేసి, ప్రజలలో నిత్యసంబంధాలను ఏర్పరచుకొని కాంగ్రెస్ సంస్థను పటిష్ఠంచేయాలని పార్టీ కార్యకర్తలను కేరళప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోనీ విజ్ఞప్తి చేసినట్టు కోజికోడ్ వార్త.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము : భవన-రహదార్ల శాఖ

చిట్ టెండరు నోటీసు

నెం. 31/జె.ఇ. 1/76_77 తేదీ : 28_10_76

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగు ఇంజనీరు, భవన-రహదార్ల శాఖ, కాకినాడ వారిచే సీలువేసిన టెండర్లు, ఆంధ్రప్రదేశ్ పి.డబ్ల్యు.డి.లో నమోదుచేయబడి, పనిచెడుతగా నుదహరించబడిన తరగతికి చెందిన కంట్రాక్టర్లు మరియు పేరుపొందిన కంపెనీల వద్దనుండి కోరబడుచున్నవి. టెండర్లు ది. 17_12_76 తేదీ మధ్యాహ్నము 3_00 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజున 3.30 గంటలకు టెండర్లు తెరవబడును.

ఏ. నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము					
		టెండరుతోటి డిపాజిట్ రు.	కాంట్రాక్టు డిపాజిట్ రు.	ఎక్కడ ఇంటర్వ్యూ జరుగును	ఎంతకాలపు అనుభవము కలిగి వుండవలెను	అర్హత కలిగిన కాంట్రాక్టర్ల తరగతి	
	మెయిన్ వర్కు :						
	శివకోడు_మానేపల్లి రోడ్డు కి. మీ. 0/0 నుండి కి. మీ. 16/7 వరకు అభివృద్ధి పరచుట (మూడవ పిలుపు)						
	సబ్ వర్కు :						
1.	రీచ్ కి. మీ 0/0 నుండి 5/0	6700/_	4500/_	కాకినాడ	52_13	12 మాసములు	3 వ తరగతి మరియు పై తరగతి
2.	రీచ్ కి. మీ. 5/0 కి. మీ. 8/0	8600/_	5800/_	_డిటో_	_డిటో_	_డిటో_	2 వ తరగతి మరియు పై తరగతి
3.	రీచ్ కి. మీ. 8/0	7600/_	5100/_	_డిటో_	_డిటో_	_డిటో_	2 వ తరగతి మరియు పై తరగత
4.	రీచ్ కి. మీ. 11/0 నుండి కి. మీ. 14/0	5500/_	3700/_	_డిటో_	_డిటో_	_డిటో_	3 వ తరగతి మరియు పై తరగతి
	రీచ్ కి.మీ. 14/0నుండి కి.మీ.16/7	6200/_	4100/_	_డిటో_	_డిటో_	_డిటో_	_డిటో_
	మెయిన్ వర్కు :						
	కాకినాడ_అమలాపురం_నరసాపురం ఫెర్రీ రోడ్డు కి. మీ. 73/0 నుండి కి. మీ. 88/0 వరకు అభివృద్ధి పరచుట (మూడవ పిలుపు)						
	సబ్ వర్కు :						
6.	రీచ్ కి. మీ. 73/0 నుండి 75/0 వరకు	8700/_	5800/_	కాకినాడ	5[illegible]	12 మాసములు	2 వ తరగతి మరియుపైతరగతి
7.	రీచ్ కి. మీ. 73/0 నుండి 77/0 వరకు	8500/_	5700/_	_డిటో_	_డిటో_	_డిటో_	_డిటో_
8.	రీచ్ కి. మీ. 77/0 నుండి 78/0 వరకు	2700/_	1800/_	_	_డిటో_	_డిటో_	3 వ తరగతి మరియుపైతరగత
9.	రీచ్ కి. మీ. 78/0 నుండి 80/0 వరకు	6400/_	4300/_	_డిటో_	_డిటో_	_డిటో_	_డిటో_
10.	రీచ్ కి. మీ. 80/0 నుండి 82/0 వరకు	5900/_	3600/_	_డిటో_	_డిటో_	_డిటో_	_డిటో_
11.	రీచ్ కి.మీ. 82/0 నుండి 84/0 వరకు	6400/_	4300/_	_డిటో_	_డిటో_	_డిటో_	_డిటో_
12.	రీచ్ కి.మీ. 84/0 నుండి 86/0 వరకు	7600/_	5100/_	_డిటో_	_డిటో_	_డిటో_	2వతరగతిమరియు పైతరగతి
13.	రీచ్ కి మీ. 86/0 నుండి 88/0 వరకు	7200/_	4800/_	_డిటో_	_డిటో_	_డిటో_	3వ తరగతి మరియుపైతరగతి
14.	కి.మీ. 77/5 నుండి కి.మీ. 78/0 వరకు, మరియు కి.మీ. 81/6నుండి 82/6 వరకు జాపెట్రిక్సు అభివృద్ధి పరచుట.	5500/_	3700/_	_డిటో_	_డిటో_	_డిటో_	_డిటో_
15.	రాజమండ్రి_మారేడుమిల్లి_భద్రాచలం రోడ్డు కి.మీ. 90.8 నుండి 97.0 వరకు గల ప్రత్యేక మరమ్మత్తులు చేయుట (మారేడుమిల్లి_చింతూరు రోడ్డు కి.మీ. 12.8 నుండి 19.0 వరకు.)	6200/_	4100/_	రాజమండ్రి	_డిటో_	_డిటో_	_డిటో_
16	రాజమండ్రి_మారేడుమిల్లి_భద్రాచలం రోడ్డు కి.మీ. 97.0 నుండి 102.0 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుట (మారేడుమిల్లి) చింతూరు రోడ్డు కి.మీ. 19.0 నుండి 24.0వరకు	5100/_	3400/_	_డిటో_	_డిటో_	_డిటో_	_డిటో_

2. టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను ది. 4_12_76 వరకు తీసుకొనబడును.
3. టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రెజరీలో '882 పి.డబ్ల్యు.డి. రెమిటెన్సెస్_111 అదర్ రెమిటెన్సెస్'' జమకు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఖాతాకు జమచేసి చలాను, రిజిస్ట్రేషన్ తాలూకు ధృవపత్రముల నకలుతో కూడా పంపలెను. క్రాటుచేసిన డిమాండు డ్రాఫ్టులుగాని, పోస్టలు ఆర్డర్లుగాని పై నుదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిపేర జమకట్టి జతపరచినవూ ఆమోదించబడును.
4. టెండరు పత్రములకొరకు దరఖాస్తు ది. 4_12_76 తేదీలోగా పంపినవారికి ది. 8_12_76 నుండి 13_12_76 వరకు ఆఫీసు పనిచేయు దినములలో 10_30 నిమిషములనుండి సాయంత్రము 5_00 గంటలవరకు. సూపరింటెండింగు ఇంజనీరు, భవన రహదార్ల శాఖ, కాకినాడ వారి ఆఫీసులో టెండరు పత్రములు లభ్యమగును. టెండరు పత్రములు పోస్టు ద్వారా పొందగోరువారు అప్లికేషనుతోబాటు 25 సెం.మీ.×40 సెం.మీ. సైజు ఖాళీ కవరుపై సరియగు స్టాంపులు అంటించి, చిరునామావ్రాసి జతపరచినచో పంపబడును. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణముననైననూ, చేరకపోయిననూ, ఆలస్యమైననూ, సూపరింటెండింగు ఇంజనీరు వారికి ఎట్టి బాధ్యత లేదు. సూపరింటెండింగు ఇంజనీరువారు ఏ కారణముననైననూ, తెలుపవలసరములేకయే, ఏ టెండరునైననూ, తిరస్కరించు అధికారమును పొందియున్నారు.

ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమచేసిన సొమ్ము వాపసు చేయబడదు.

ఎస్. గోవిందస్వామి,
సూపరింటెండింగు ఇంజనీరు
భవన_రహదార్ల శాఖ: కాకినాడ.

1794/Advt/76/5_11_76

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

రెండరు-కం-వేలం అమ్మకం

స్క్రాప్ వెహికల్స్ మరియు స్క్రాప్ మెటీరియల్ హైదరాబాద్ మరియు విజయవాడ (విద్యాధరపురం)లో

టెండరు_కం_వేలం అమ్మకం క్రింద అయిటములు

వెహికల్స్, స్ప్రింగ్ లీఫులు, గేర్ బాక్సులు, ఇంజన్లు, లేత్‌మెషీన్లు, విస్టర్స్, రేడియేటర్లు, చేసిస్ కటింగ్స్ మరియు పైర్లు.

"వున్నవి వున్న స్థితిలో"

జనరల్ మేనేజర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ వారి ఉత్తర్వు ప్రకారము

23 & 24 నవంబరు, 1976 న హైదరాబాద్‌లోనూ
26 & 27 నవంబరు, 1976 న విజయవాడ (విద్యాధరపురం)లోనూ వేలం అమ్మకం జరుగును.

టెండరు ఫారములు కొరకు సగదుగా అయినచో రు. 5/_ (అయిదు రూపాయలు మాత్రం) మరి ఆర్డరు ద్వారా అయినచో రు. 7/_ (ఏడు రూపాయలు మాత్రం) చెల్లించి (ఈ సొమ్ము వాపసుఇవ్వబడదు) హైదరాబాద్ మరియు విజయవాడలో వున్న ఆయా స్టోర్సు ఆఫీసరు (డిస్పోజల్) నుంచి పొందవచ్చును.

ఎల్.పి. మోటార్లు, స్ప్రింగ్ లీఫులు, గేర్‌బాక్సులు, ఇంజన్లు, లేత్‌మెషీన్లు, విస్టర్స్, రేడియేటర్లు మరియు చేసిస్ కట్టింగ్స్ అయిటములను హైదరాబాద్‌లోనూ మరియు టి.ఎం.బి. వెహికల్స్ మరియు పైర్లు కొరకు స్టోర్సు ఆఫీసరు (డిస్పోజల్) విజయవాడ వారి నుంచి టెండరు ఫారములు పొందవచ్చును.

హైదరాబాద్ మరియు విజయవాడలో లభించు అయిటములను వరుసగా స్టోర్సు ఆఫీసరు (డిస్పోజల్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ కార్పొరేషను, హైదరాబాద్ మరియు స్టోర్సు ఆఫీసరు (డిస్పోజల్), విజయవాడ వారి పేరులో వారికి సీలువేసిన టెండర్లు వేలం జరిగే రోజున వేలం ప్రారంభించుటకు ఒక గంట ముందుగానే చేరునట్లు పంపాలి.

సం/_
చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు i/c

APSRTC/290/76
హైదరాబాద్_500 003.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటి బోర్డు

టెండరు నోటీసు

ప్రొసీడింగ్స్ నెం. CCL/423/F.1 27/76-43
తేదీ. 30_10_76.

దిగువ తెలియపర్చబడిన పనికొరకు సీలువేసిన టెండర్లు రిజిస్టర్డు క్లాసు i కంట్రాక్టర్ల నుంచి క్రింద తెలియపర్చబడిన గడువు తేదీలనాటికి అప్రెంటిస్ సెక్రటరీ (స్పెషల్). ఎ. పి. ఎస్. ఎలక్ట్రిసిటీ బోర్డు (2వ ఫ్లోరు)విద్యుత్ సౌధ, హైదరాబాద్—500 049 వారికి చేరునట్లు కోరబడుచున్నవి. ఈ రకమైన పనులలో అనుభవమున్న ఏజెన్సీలు మాత్రమే దరఖాస్తు చేయాలి.

1. పనియొక్క పేరు: ch 3.50 కి.మీ నుండి 7.70 కి.మీ వరకు క్రాస్ డ్రైనేజి పనులతో కలుపుకొని రైస్డు హాలింగ్ వాటర్ కెనాల్ నిర్మాణం.
(I) టెండరు షెడ్యూళ్ళు జారీ చేయునది: 25_11_76 తేదీ నుంచి 3_12_76 వరకు.
(II) టెండర్లు తీసికొనుటకు ఆఖరు తేదీ: 8_12_76 తేదీ మ॥ 2_00 గంటల వరకు.
(III) టెండర్లు తెరచు తేదీ: 8_12_76 మ॥ 3_00 గంటలకు.
(IV) పని పూర్తిచేయు కాలము: 16 మాసములు.
(V) కంట్రాక్టు తరహా: లంప్‌సమ్.
3. పైన తెలియపర్చబడిన పనికొరకు టెండరు షెడ్యూలు ఖరీదుగా రు. 313_50 లు పే ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్_500049 వారిపేర డిమాండ్ డ్రాఫ్టు రూపములో చెల్లించి చీఫ్ ఇంజనీర్ (సివిల్) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్_500 049 వారి కార్యాలయము నుండి కార్యాలయము పనిచేయు పైన తెల్పిన అన్ని రోజులలో టెండరు స్పెసిఫికేషన్లు పొందవచ్చును.
4. టెండరు షెడ్యూళ్ళు టెండరుదార్లు స్వయంగా లేకవారి అథరైజ్డు ఏజెంటు ద్వారా పొందవచ్చును. దరఖాస్తుదారులు తమ దరఖాస్తులలో ప్రత్యేకముగా కోరనిదే టెండరు షెడ్యూళ్ళు పోస్టుద్వారా పంపబడవు. పోస్టులో పొందువారు ప్రతి పెట్టుకు రు15/_లు అదనంగా టెండరుషెడ్యూళ్ళు ఖరీదులోపాటు చెల్లించి పొందవచ్చు. టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడినపుడు ఆలస్యంగా చేరినచో లేదా అసలు చేరకున్నచో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు దాయత వహించదు.
5. టెండరు షెడ్యూళ్ళు మరియు స్పెసిఫికేషన్ల ఖరీదుగా చెల్లించిన సొమ్ము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.
6. ఇతర సమాచారమేదైనా కావలసినచో చీఫ్ ఇంజనీర్/సివిల్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్_ 5000 049 వారి కార్యాలయము నుండి కార్యాలయము పనిచేయు అన్ని రోజులలో ఏని గంటలలో పొందవచ్చును.

ఫోను: 80506—Extn-202
గ్రామ్స్: "HYDRAULICS"
చీఫ్ ఇంజనీర్ (సివిల్)

ఎలిమెంటరీ ఫ్లయింగ్ స్కూల్, ఎయిర్‌ఫోర్సు, బీదర్

1977_78 ఆర్థిక సంవత్సరమునకు దిగువ సర్వీసులు/సరఫరాలకు సీల్డ్‌తమైన ఫారంలో కమాండెంట్ వారికి టెండర్లు కోరబడుచున్నవి.

(a) సంవత్సరపు సరఫరాకు కంట్రాక్టు: దిగువ పేర్కొనబడిన అయిటములు అవశ్యకతను బట్టి అడుగబడును. ఎయిర్‌క్రాఫ్ట్, వసువు,ధనియాలు, జీలకర్ర, పింకపచ్చ, విదేశ దాల్చినచెక్క, చూలువ్రాయి,లవంగాలు, సోపు, గసగసాలు, బేకింగ్ సోడ్రిక్ ఇంగువ, తాజాకాయ, మిరియాలు, అవాలు సంవత్సరాంతంనకు షుమారు టర్నోవర్ రు 80,000/_ సెక్యూరిటీ డిపాజిట్ రు 2,100/_ ధరావత్తు రు 600/_.

b) పాత గుడ్డల సరఫరాకు కంట్రాక్టు: షుమారు సంవత్సరాంతం టర్నోవర్ రు. 80,000/_. సెక్యూరిటీ డిపాజిట్టు: రు. 2100/_. ధరావత్తు రు. 600/_.

c) శుభ్రంచేయు వస్తువుల సరఫరాకు కంట్రాక్టు: అవసరములను బట్టి దిగువ పేర్కొనబడిన అయిటములు అడుగబడును. సోప్‌కార్బాలిక్, సోప్‌సాఫ్ట్, సోప్ ఎల్లో, బ్లాక్ పాలిషింగ్, పాలిష్ ఎయిర్ కారప్టు పోడా వాషింగ్,ఎమ్.డి., స్పిరిట్ మెథిలేటెడ్, స్పిరిట్ వైట్, నెట్టాల్, నెఫ్తలిన్ బాల్స్, సబ్బార్కోలూసిడ్ మరియు ఫ్యూర్ అల్కహాల్. షుమారు సంవత్సరాంతమునకు టర్నోవర్ రు 30,000/_. సెక్యూరిటీడిపాజిట్టు: రు 2100/_. ధరావత్తు రు. 600/_.

d) ఫ్లైట్ రేకెట్ల సర్వీసు బట్టలను శుభ్రం చేయుట, మరమ్మతుచేసిన విడి రాలు టెండరు ఫారమున జతచేయబడును. షుమారు సంవత్సరాంతమునకు టర్నోవర్ రు. 15,000/_ సెక్యూరిటీ డిపాజిట్టు రు 1100/_ ధరావత్తు రు 300/_.

(e) బేరెక్ SSQ మరియు టక్‌హౌస్ బట్టలు శుభ్రంచేయుట: షుమారు సంవత్సరాంతంనకు టర్నోవర్ రు 5000/సెక్యూరిటీ డిపాజిట్టు రు 500/_ధరావత్తు రు.100.

f) డ్రైక్లీనింగ్ సర్వీసులు షుమారు సంవత్సరాంతంనకు టర్నోవర్ రు. 9000 సెక్యూరిటీ డిపాజిట్ రు. 400/_ ధరావత్తు రు 100/_.

g) టెక్నికల్ మరియు నాన్ టెక్నికల్ అయిటములు: అవసరములనుబట్టి దిగువ అయిటములు అడుగబడును. అన్ని రకముల బ్రష్‌లు, అన్ని రకముల పైల్స్, హోల్డింగ్ బకెట్, అన్నిరకముల పైలర్స్, డ్రాయింగ్ డ్రైవర్లు, టార్చిలో నెట్లు, బ్రూమ్ స్టిక్స్, లాక్సు, హరికెన్‌లాంతరులు, పైపుడ్ కమర్షియల్ టింబరు. రోప్సు మరియు పెయింట్సు, డ్రిల్లింగుబిట్సు మొదలగునవి. అయిటముల వివరములు టెండరుఫారము నకు జతపరచబడును. షుమారు సంవత్సరాంతంనకు టర్నోవర్ రు. 80,000/_. సెక్యూరిటీ డిపాజిట్టు రు2100/_. ధరావత్తు రు. 600/_.

టెండరు ఫారములు సీనియర్ లాగిస్టిక్స్ ఆఫీసరు, ఎలిమెంటరీ ఫ్లయింగ్ స్కూల్, ఎయిర్‌ఫోర్సు, బీదర్ వారినుండి ది. 30_11_76వరకు పనిచేయు ఏదినమందైన గం. 0900నుండి గం. 1300 వరకు గల సమయంలో పొందవచ్చును. టెండరు ఫారములు ది. 27_12_76 ఉ.గం.10_00 లోగా కమాండెంట్‌వారికి చేరాలి. టెండర్లు సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ ఆఫీసు, ఇ. ఎఫ్. ఎస్. ఎ. ఎఫ్. బీదర్ వారి వద్ద గల సీలువేయబడిన పెట్టెలో వేయవచ్చును. ధరావత్తు సీనియర్ అకౌంటెంట్ ఆఫీసరు, ఇ ఎఫ్ ఎస్ ఎఫ్. బీదరువారివద్ద ముందుగాడిపాజిట్టుచేయాలి. మరియు ఆ రశీదును టెండరు ఫారమునకు జతచేయాలి. టెండరు ఫారములు అప్పటికి హాజరు గావున్న టెండరుదార్ల సమక్షంలో ది. 27_12_76 సం॥ 1000 లకు తెరవబడును.

Davp 682(269)/76

మండల అరణ్యాధికారి క

నెల్లూరుజిల్లా వరద బాధితులకు సహాయం

రాజ్యసభలో కేంద్రానికి శ్రీ జనార్దనరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబర్10— ఆంధ్రప్రదేశ్‌లో వరదలవల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు తక్షణం అధికారులబృందాన్ని పంపించి కేంద్ర ప్రభుత్వం తగినసహాయం చేయాలని, శాశ్వత ప్రాతిపదికపై వరద నివారణ చర్యలు గైకొనేందుకు దానిని సమర్థులని శ్రీ ఎన్. జనార్దనరెడ్డి రాజ్యసభలో వక్కాణించారు.

తరవు, వరదల పరిస్థితిపై జరిగిన చర్చలో ప్రసంగిస్తూ, ఏటేటా, కరవు నివారణకు తగిన ప్రాతిపదికపై పథకం యాభైయేండ్లనుంచి అమలుచేసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై వున్నదని శ్రీ జనార్దనరెడ్డి అన్నారు.

వరద బీభత్సానికి గురైన నెల్లూరు జిల్లాలో పర్యటించి వచ్చిన శ్రీ రెడ్డి కొన్ని ఫోటోలను, బాధితుల సభ ముందుంచుతూ, ఈ అభాగ్యులను కేంద్రం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆజిల్లాలో ఈనెల 16—19 మధ్యకేటేల కాలంలో వరదల అగ్రహానికి గురియై నిర్వాసితులైన 80,90వేల అభాగ్య కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సహాయ నిధిని చందరూపాయల నుంచి నూటయాభై రూపాయలకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హెచ్చించారనీ, ఈదనంతో నిర్వాసితులు మామూలు జీవితం కొనసాగింతగలరా అని శ్రీ రెడ్డి ప్రశ్నించారు.

వరదబాధితులకు సహాయంచేసినందుకు రాష్ట్ర ప్రభుత్వం, ప్రత్యేకించి నెల్లూరు జిల్లా కలెక్టర్ తగు చర్యలు గైకొన్నారనీ, ఈ చర్యల వల్ల శాశ్వత ప్రయోజనం జరగదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 లక్షలు మంజూరు చేసినా, సాలుగున్నర కోట్ల రూపాయల విలువగల ఆస్తి నష్టమవడం వల్ల కేవలం పంటల పరిరక్షణకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని ఆయన అన్నారు.

గత 25 సంవత్సరాలలో ఎప్పుడూ లేనంత ఉధృతంగా వరదలు ఈ యేడు వచ్చాయనీ, గాంధీనగర్‌లోని 140 ఇళ్లు కొట్టుకుపోయిన సందర్భాన్ని ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామస్థులు పూర్వం నివశించిన వారికంటికల గ్రామంలో ఉండే వారనీ, అక్కడివున్న 70 ఇళ్లు 1957లో కొట్టుకుపోవడంతో గాంధీనగర్ పేరుతో పేరొక ప్రాంతంలో కొత్త గ్రామం కట్టుకున్నారనీ, అదీ ఇప్పుడు కొట్టుకుపోయినదనీ శ్రీ జనార్దనరెడ్డి ఎంతో ఆవేదనతో చెప్పారు.

ఈ సంవత్సరం వరదవల్ల గూడూరు, పుల్లాయపాలెం తాలూకాలు బాగా దెబ్బతిన్నాయని ఆయన అన్నారు. ఆ ప్రాంతంనుంచి మద్రాసు వెళ్ళే రైలుపైన జంటమార్గం చేసి, అభివృద్ధిచేసిన పక్షాన, వరదనీరు వెళ్లేందుకు సరియైన యేర్పాటు లేనందున రైలుకట్టకు చాలాచోట్ల గండి బడినందున ఈ విషయం పరిశీలించాలని శ్రీ జనార్దనరెడ్డి అన్నారు.

ఇండియా, న్యూజిలెండ్ మొదటి టెస్టు

భారత జట్టుచే నాల్గు వికెట్లకు 228 పరుగులు

—సునీల్ గవాస్కర్ సెంచరీ

బొంబాయి, నవంబర్ 10— ఇండియా, న్యూజిలెండ్‌ల మధ్య నేడు కడ్డన ప్రారంభమైన మొదటి క్రికెట్ టెస్టు పోటీలో ఇండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ సునీల్ గవాస్కర్ 119 పరుగులు చేశారు. దేశంలో జరిగిన టెస్టు పోటీలలో గవాస్కర్ సెంచరీ చేయడం ఇదే ప్రథమం.

నేటి సాయంత్రం ఆట ముగిసేసరికి ఇండియా నాల్గు వికెట్లకు 228 పరుగులు చేసింది.

భారత జట్టు లంచ్ విరామ సమయం వరకు స్కోరింగ్ చాలా మందకొడిగా

సునీల్ గవాస్కర్

వుంది. అయితే లంచ్, టీ విరామ సమయాల మధ్య స్కోరింగ్ చురుకుగా వుంది. లంచ్ విరామ సమయాల తర్వాత గైక్వాడ్ అవుటయ్యాడు.

టీ విరామ సమయానికి గవాస్కర్ 99 పరుగులు చేశారు. టీ విరామసమయం తర్వాత అష్టమన్ గైక్వాడ్ సులివన్ బౌలింగ్‌లో 42 పరుగులకు అవుటయ్యాడు.

టీ స్కోర్: గవాస్కర్(బ్యాటింగ్) 99 అష్టమన్, గైక్వాడ్ 42, మొహిందర్ అమర్‌నాథ్(బ్యాటింగ్) 13. ఎక్స్ట్రాలు 2: మొత్తం వికెట్ నష్టానికి 156 పరుగులు.

వికెట్ నష్టపోకుండా 66 పరుగులు

బొంబాయి, నవంబరు 10— న్యూజిలెండ్, ఇండియాల మధ్య మొదటి క్రికెట్ టెస్టులో ఇండియా టాస్ గెలుచుకొని, బ్యాటింగ్ ప్రారంభించింది. లంచ్ విరామ సమయానికి భారత జట్టు వికెట్ నష్టపోకుండా 66 పరుగులు చేసింది.

భారతీయ ఓపెనింగ్ బాట్స్‌మన్ సునీల్ గవాస్కర్ మొదట 12పరుగులను బౌండరీలలోనే సాధించారు. మరొక ఓపెనింగు బ్యాట్స్‌మన్ గైక్వాడ్ ముందుగా కొంచెం భయపడినట్టు కన్పించినా ఆ తర్వాత బాగా నిలద్రొక్కుకున్నాడు.

ఆట ప్రారంభించిన 26 నిమిషాల తర్వాత గైక్వాడ్ మొదటిసారిగా స్కోరు చేయగలిగాడు.

భారత జట్టు: బి. ఎస్. బేడి (కెప్టెన్), ఎస్. ఎం. గవాస్కర్, ఎ. డి. గైక్వాడ్, ఎం. అమర్‌నాథ్, ఎ. వి. పంకజ్, బి. పి. పటేల్, జి. ఆర్. విశ్వనాథ్, ఎస్. మదన్‌లాల్, ఎస్. ఎం. హెచ్. కిర్మాని, ఎస్. వెంకటరాఘవన్, బి. ఎస్. చంద్రశేఖర్ 12వ ఆటగాడు: కె. ఘార్పి.

న్యూజిలెండ్ జట్టు: జి.ఎం. టర్నర్ (కెప్టెన్) ఎం. పార్కర్, జె. పార్కర్, ఎం.జి. బర్జెస్, ఎ. రాబర్ట్సు, డబ్ల్యు. లీగ్, ఆర్.జె. హాడ్లీ, సి. కయర్స్టన్, డి.ఇ. సులివన్, ఆర్.ఎ. కృంట్, పి. పాకెర్, 12వ ఆటగాడు: ఆర్ అండర్సన్.

ఎంపైర్లు: జె. టాబెర్ (బొంబాయి), బి. సత్యజీరావు (కర్ణాటక).

ఆంధ్రప్రదేశ్‌పై తమిళనాడు గెలుపు

లూధియానా, నవంబరు 10— ఇక్కడ జరుగుతున్న జూనియర్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో మొన్న రాత్రి జరిగిన ఫైనల్స్‌లో తమిళనాడు బాలుర జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టును 15—9, 15—10, 15—9 స్కోరులో ఓడించింది.

బాలికల వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బెంగాల్ బాలికల జట్టు పంజాబ్ జట్టును 15—6, 15—8, 15—5 స్కోరులో ఓడించి ఛాంపియన్‌షిప్‌ను నిలబెట్టుకొంది.

ఉత్తర మండలం క్రికెట్ పోటీలు

రాయ్, హరియానా, నవంబరు 10— ఇక్కడ జరుగుతున్న ఉత్తర మండలం సి. కె. నాయుడు క్రికెట్ పోటీలో ఢిల్లీ జట్టు నిన్న సెమీఫైనల్‌లో జమ్మూ కాశ్మీర్ జట్టును ఇన్నింగ్స్ 227 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.

రోడ్డు ప్రమాదంలో ప్రముఖ టెన్నిస్ ప్లేయర్ మృతి

బాన్, నవంబరు 10—ప్రముఖ జర్మనీ టెన్నిస్ ఆటగాడు బరాన్ గాట్‌ఫ్రీడ్ (67 సం) నిన్న కారులో సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్టు ఆయన బంధువులు తెలియజేశారు.

అంతర్జాతీయ టెన్నిస్ పోటీలు

హాంకాంగ్, నవంబరు 10—హాంకాంగ్ అంతర్జాతీయ టెన్నిస్ పోటీలలో నిన్న యిక్కడ భారతీయ ఆటగాడు శశిమీనన్, అమెరికన్ ఆటగాడు మికే హాబెర్‌లతుల పురుషుల డబుల్స్‌లో అమెరికాకు చెందిన పాల్‌కెనామీ, ఎర్నీ ఎడ్వర్డ్స్ జంటను 6—6, 7—6, 6—4 స్కోరులో ఓడించి రెండవ రౌండుకు చేరుకున్నారు.

నెహ్రూ హాకీ పోటీలు

న్యూఢిల్లీ, నవంబరు 10— ఇక్కడ జరుగుతున్న 19వ జూనియర్ జవహర్‌లాల్ నెహ్రూ హాకీ పోటీలలో ఎస్. ఎస్. కాల్సా హైస్కూల్ జట్టు స్థానిక మోడరన్ స్కూల్ జట్టును 1—0 స్కోరులో ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు నాకౌట్ స్టేజికి చేరుకొంది.



మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల్ ఆసుపత్రికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

వోటింగు వయస్సు పరిమితి తగ్గింపు సమస్యపై పరిశీలన

రాజ్యసభలో మంత్రి శ్రీ గోఖలే హామీ

న్యూఢిల్లీ, నవంబర్ 10— 18 సంవత్సరాలు నిండిన వారందరికీ ఓటింగు హక్కును కల్పించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం సిద్ధాంతికంగా పరిశీలించగలదని దీనికి అనుకూలంగా గాని, వ్యతిరేకంగా గాని ప్రభుత్వం ఎట్టి నిర్ణయానికి రాలేదని న్యాయ శాఖ మంత్రి శ్రీ గోఖలే నిన్న రాజ్య సభలో హామీనిచ్చారు.

రాజ్యాంగం సవరణ బిల్లుపై సభలో జరుగుతున్న క్లాజులవారీ చర్చ సందర్భంగా 16వ క్లాజుకు వచ్చిన సవరణల సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ గోఖలే స్పష్టీకరించారు.

ఎన్నికలలో డబ్బు ప్రభావం ప్రవేశించకుండా నిరోధించే నిమిత్తం 9వ క్లాజుకు వచ్చిన సవరణను శ్రీ గోఖలే ప్రస్తావించి, ఎన్నికలలో డబ్బు కల్గిస్తున్న దుష్ప్రభావాన్ని ప్రభుత్వం అర్థంచేసుకున్నదనీ, ఎన్నికల చట్టాలను సవరించే బప్పుడు ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టిలో పుంచుకొనగలదని అన్నారు.

రాష్ట్రాల చట్టాల విషయంలో సుప్రీం కోర్టు న్యాయపరిశీలన పరిధిని తొలగించడం లక్ష్యంగా ఆరవ క్లాజుకు వచ్చిన సవరణ ఒకదానిని సభ మూజువాణీ ఓటులో త్రోసిపుచ్చింది.

ఏడవ క్లాజుకు వచ్చిన సవరణలపై సభలో తీవ్రచర్చ జరిగింది. న్యాయశాఖ స్టేట్ మంత్రి డాక్టర్ సయ్యద్ మహమ్మద్ సవరణ అనంతరం ఈ సవరణలను ఉప సంహరించుకోవడమో మూజువాణీ ఓటులో తిరస్కరించడమో జరిగింది.

పదవక్లాజుకు శ్రీమతి సుమిత్రాదేవి కులకర్ణి ఒక సవరణ ప్రతిపాదిస్తూ విద్యా విషయంలో పిల్లలందరికి సమానావకాశాలు వుండాలనీ, అక్రమ వినియోగానికి వారినుంచి వారిని కాపాడాలని సూచించారు.

ఉచిత ప్రాథమిక విద్యా సౌకర్యాన్ని అందరికీ వర్తింపజెయ్యడానికి నిర్దిష్టంగా కాలపరిమితిని నిర్ణయించాలని శ్రీ కె. ఎస్. దుండ తన సవరణలో సూచించారు.

ప్రభుత్వ వైద్యశాలల రంగం సంస్థలలో ముస్లింలకు ఉద్యోగావకాశాలను పెంపొందించాలని, జనాభాలో ముస్లింలు 11.5 శాతం వున్నా ఉద్యోగాలలో రెండు శాతం మంది మాత్రమే వున్నారని శ్రీ సయ్యద్ అహమద్ హుస్మీ తన సవరణపై ప్రసంగిస్తూ వివరించారు.

ఉచిత న్యాయ సహాయ సౌకర్యం, చట్టాల విషయంలో అందరివట్ల సమదృష్టి అన్న అంశాలకు సంబంధించి సి. పి. ఐ. సభ్యుడొకరు ప్రతిపాదించిన సవరణను సభ మూజువాణీ ఓటులో త్రోసిపుచ్చింది.

ఈ సవరణపై జరిగిన చర్చకు మంత్రి జవాబిస్తూ, పైనారిటీల ప్రయోజనాలకు, హక్కులకు ప్రస్తుత ప్రధాని పూర్తి రక్షణ కల్పించగలరని అన్నారు. ముస్లింలలోనే అల్ప సంఖ్యాక వర్గాల వారి ప్రయోజనాల రక్షణకు రాజ్యాంగంలో తగు రక్షణలు, కట్టుబిట్టాలు వున్నాయనీ, అందువల్ల ఈ సవరణ ప్రభుత్వానికి ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేసిన అనంతరం సవరణను సభ తిరస్కరించింది.

వరిగ్రహణ నిర్వహణలో కార్మికులకు భాగస్వామ్యంఅన్న అంశానికి సంబంధించి రెండవ క్లాజుకు వచ్చిన ఆరు సవరణలను సభ త్రోసిపుచ్చింది. నిన్న సభ సమావేశం ముగిసేసరికి 19 క్లాజులపై క్లాజువారీ చర్చను పూర్తి చేసి సభ బిల్లును ఆమోదించడం జరిగింది.

మరికొన్ని నైట్ కాలేజీల ప్రారంభం:

ఆంధ్రయూనివర్సిటీ సంకల్పం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 10— ఉద్యోగాలు చేసుకొంటూ ఉన్నత విద్య నభ్యసించగోరేవారి సౌకర్యార్థం అవసరాన్నబట్టి పట్టణ, పారిశ్రామిక ప్రాంతాలలో పెక్కు నైట్ కాలేజీలను ఏర్పాటుచేయడానికి ఆంధ్ర యూనివర్సిటీ సంకల్పించినట్టు తెలుస్తున్నది.

మామూలు విద్యార్థులకు శిక్షణ గరపే రీతిలోనే వివిధ రకాలకోర్సులనునైట్ కాలేజీలలో బోధించడానికి అవకాశం కల్పించనున్నట్టు తెలుస్తున్నది.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్-చాన్సలర్ శ్రీ ఎం.ఆర్. అప్పారావు "ఆంధ్రప్రదేశ్" ప్రత్యేక సంచికలో వ్రాసిన ఒకవ్యాసంలో ఈ విషయాలు వెల్లడైనాయి.

నైట్ కాలేజీలు విశేష ఆదరణ పొందుతున్నాయనీ, వాటివల్ల వందలాది ఉద్యోగులకు ప్రయోజనాలు కల్గుతున్నాయనీ శ్రీ అప్పారావు తెలియజేశారు.

యూనివర్సిటీ హాజరు పట్టీలలో విద్యార్థులుగా నమోదుకాని వారి అవసరాలను తీర్చడంలో ఆంధ్ర యూనివర్సిటీకి నిర్దిష్టమైన, విశిష్టమైన చరిత్ర కల్గుతనీ ఆయన అన్నారు. వాతావరణాలకు వెళ్ళి విద్యనభ్యసించడానికి ఆర్థిక కారణాలవల్ల అవకాశం లేని బాలబాలికలకోసం దాదాపు 46 సంవత్సరాల క్రితం మెట్రిక్యులేషన్ పద్ధతిని ఆంధ్ర యూనివర్సిటీ ప్రవేశపెట్టినట్టు ఆయన పేర్కొన్నారు.

ప్రయోగాత్మకంగా హాజరు కాపాడానికి, కరస్పాండెన్స్ కోర్సుల ద్వారా శిక్షణ పొందడానికి గల సౌకర్యాలను ప్రస్తుతం పోస్టు గ్రాడ్యుయేట్ స్థాయివరకు వివిధ రకాల కోర్సులకు, ముఖ్యంగా ఆర్ట్స్, కామర్స్ సబ్జెక్టులకు విస్తరించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

ఏటు రకాల కోర్సులలో ప్రస్తుతంగల అభ్యర్థుల జాబితాలు ఇలా వున్నాయి: బి.ఎ మొదటి సంవత్సరం 221, రెండవ సంవత్సరం 262, మూడవ సంవత్సరం 195 బి.కామ్. మొదటి సంవత్సరం 276, రెండవ సంవత్సరం 250, మూడవ సంవత్సరం 208.

సమన్వయకర్త తులసీదాసు

అలహాబాదు, నవంబరు 10— "రామచరిత మానస్" కృతికర్త సంత్ తులసీదాసు మూలికి సంబంధించిన వివాదాల విషయమై నాటి ప్రజలకు రాజీ చేయడంలో సమన్వయకర్తగా వ్యవహరించేవారు.

అలహాబాదు హైకోర్టు మ్యూజియంలో భద్రపరచిన ఒక పత్రం ఈ విషయాన్ని వెల్లడించింది. వారణాసిలో రెండు వర్గాల మధ్య రాజీ ఘర్షణలు జరిగినప్పుడు వివరించే, తులసీదాసు స్వహస్తాక్షరితమైన ఈ పత్రంపై వారణాసి కాజీ ఆమోద ముద్ర కూడా వున్నది. ఈ పత్రం సంస్కృతంలో వున్నది.

1669 వ సంవత్సరం ఔరంగజేబు జారీ చేసిన, ఇంకా తదితరమైన అయిదు వందల ఫర్మానాలుకూడా ఈమ్యూజియంలో వున్నాయి. ఇవి అక్బరు, జహాంగీరు, షాజహాన్, ఔరంగజేబు చక్రవర్తులు జారీ చేసినట్టివి. ఇవి ముఖ్యంగా భూమి మంజూరు సంబంధించినవి.

ఆగ్రాలో హైకోర్టు నెలకొల్పుతూ 1866 లో విక్టోరియా రాణి జారీచేసిన అక్షరపత్రం కూడా ఇందులో వున్నది.

ఆనాడు భార్యా, బిడ్డలను వదిలి, పదిహేను రూపాయలకు అమ్మేవారనే విషయంకూడా ఈ పత్రాలలో వెల్లడైంది.

జాతీయఅవసరాలదృష్ట్యా కుటుంబ నియంత్రణ

—కేంద్రమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 10— కుటుంబ నియంత్రణ కార్యక్రమం జాతీయ అవసరాల ప్రాతిపదికపై ఏర్పాటుచేసిన జాతీయ కార్యక్రమమని, అందువల్ల ఆ కార్యక్రమంతో ప్రత్యేకించి సహకరించడం అవసరమని కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ నిన్న చెప్పారు.

"స్పాట్‌లైట్" కార్యక్రమంలో గత రాత్రి ఆకాశవాణికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మంత్రి ఆ విషయం చెప్పారు. ఆ కార్యక్రమం వల్ల ప్రజల నుంచి విస్తృతమైన ఆమోదం లభించినందున, ఒక మతవర్గం వారు ఆ కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తున్నారని చెప్పడం సరియైనది కాదని ఆయన అన్నారు.

అయితే, పథకం పేరుతో కొంతమందిని తప్పుదారి పట్టించడానికి ప్రయత్నించే శక్తులు కొన్ని వున్నాయని ఆయన అంగీకరించారు. అటువంటి శక్తులను ఎదుర్కొనడానికి ప్రజలవద్దకువెళ్ళి, వారిలో ఏవైనా అనుమానాలువుంటే, వాస్తవ పరిస్థితిని వివరించి, వాటిని తొలగించడం సరియైన పద్ధతి అని శ్రీ కరణ్‌సింగ్ చెప్పారు.

అందువల్ల ప్రజల దగ్గరకు, ప్రత్యేకించి శ్రీలవద్దకు వెళ్ళి, పరిస్థితిని వివరిస్తే, వారి సందేహాలు తీరిపోతాయనడంలో సందేహంలేదని ఆయన అన్నారు.

ఆ కార్యక్రమాన్ని తీవ్రతరం చేయడానికి ఏవైనా కొత్త పథకాలు వున్నాయా? అని అడిగిన ప్రశ్నకు, పెక్కు సంవత్సరాలపాటు ఆ కార్యక్రమం అమలు జరిగాక ప్రభుత్వం సరిపెట్టుకుంటే పని తాను చూస్తున్నట్టు కేంద్ర మంత్రి చెప్పారు.

ఈనెల 12న పిలింలకు జాతీయ అవార్డుల ప్రదానం

న్యూఢిల్లీ, నవంబరు 10— ఈ నెల 12వ తేదీన ఇక్కడి విజ్ఞాన్ భవన్‌లో జరిగే సభలో పిలింలకు జాతీయ అవార్డులను రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ పంపిణీ చేస్తారు. మొన్న ఇక్కడ వెలువడిన అధికార ప్రకటనలో ఈవిషయం వున్నది.

శ్రీ బి.వి. కారంత్ చర్యకత్వం వహించిన కన్నడభాషలో "పోవన దుడి" కి ప్రథమ బహుమతిగా "స్వర్ణకమలం" బహూకరిస్తారు. శ్రీ గుల్జార్ దాంబీచిలో "మౌసం" కు ద్వితీయ బహుమతిగా "రజత కమలం" లభిస్తుంది. "పోవన దుడి"లో నటించిన శ్రీ యమ్. వి. వాసుదేవరావుకు ఉత్తమ నటునికి ఇచ్చే బహుమతి. "మౌసం"లో నటించిన మధ్యలా టాగూర్‌కు ఉత్తమ నటికి ఇచ్చే బహుమతి లభిస్తాయి.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-10. Editor : Narla Venkateswara Rao
Resident Editor : Mandury Ramamohana Rao

కర్నూలు జిల్లా గ్రామంలో పిడుగుపడి ముగ్గురి మృతి

హైదరాబాద్, నవంబరు10—కర్నూలు జిల్లాలోని గోనెగుండ్ల గ్రామంలో మొన్న మధ్యాహ్నం పిడుగుపాటు వల్ల ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారని, అరు మంగళవారం పనిపాటలు ముగ్గుకు కోల్పోయుండని పోలీసు ప్రధాన కార్యాలయానికి మొన్న అందిన సమాచారంలో వున్నది.

ఆ గ్రామానికి చెందిన నెలు కిలో మీటర్ల దూరంలోని పొలాలలో పనిచేసుకొంటున్న కె. చిన్న బాసింసాబ్, బచేసాబ్, జహీరాబి అనే మహిళ వర్షంలోతడవకుండా వుండేందుకని, అక్కడి పెద్ద రావి చెట్టు కింద తల దాచుకొనగా పిడుగుపడినట్టు, సమాచారంలో వున్నది. క్షతగాత్రులయిన వనిత ఎమ్మిగనూరు ఆస్పత్రిలో కోలుకొంటున్నది.

అమెరికాలో మార్పులదృష్ట్యా వాణిజ్యాభివృద్ధికి చర్యలు

—వాషింగ్టన్‌లోని భారత రాయబారి సలహా

న్యూయార్క్, నవంబర్ 10—అమెరికాలో త్వరలో నూతన పాలక వర్గం అధికారానికి రానున్న దృష్ట్యా అమెరికా, ఇండియాలమధ్య వాణిజ్య, ఆదితర సంబంధాలను పటిష్టం చేసుకొనడానికి తీవ్రకృషిచేయవలసిందిగా వాషింగ్టన్‌లోని భారతరాయబారి శ్రీ కేవల్‌సింగ్ ఇక్కడగల భారత వాణిజ్యాభివృద్ధి సంస్థల ప్రతినిధులకు సలహా నిచ్చారు.

కొన్ని విషయాలలో నూతన పాలక వర్గం దృక్పథం ధోరణి భిన్నంగా వ్యవహరిస్తుందనీ, అందువల్ల నూతన పాలక వర్గంతో సంబంధాలను పెంపొందించుకొనడానికి మనం కృషిసాగించాలని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

గత నెలలో రాయబార పదవిని స్వీకరించిన శ్రీ సింగ్ పరిచయ యాత్రలో భాగంగా ఇక్కడకు వచ్చి భారతీయ వాణిజ్యాభివృద్ధి సంస్థల ప్రతినిధులనుద్దేశించి ప్రసంగించారు.

ఒకప్పుడు భారత దేశానికి వ్యతిరేకంగా పనిచేసిన ప్రధాన యంత్రాంగం ప్రైవరిలో మార్పు కన్పిస్తున్నదనీ, కొన్ని చర్యలు మాత్రమే పూర్వపు పద్ధతిలో కొనసాగిస్తున్నారనీ అయన అన్నారు.

పునం సాధించిన అభివృద్ధిని తమ పత్రికలు గుర్తించాయనీ, ప్రపంచం ఇప్పుడు అంతర్జాతీయ ద్రవ్యరూపిని, అమెరికా వాణిజ్య శాఖ తమ తమ విధేయతలలో మనం సాధించిన అభివృద్ధిని స్పష్టంగా వివరించాయని ఆయన అన్నారు.

ఈలక్ష్యం వాతావరణాన్ని పూర్తిగా ఉపయోగించుకొని, వర్తక, వాణిజ్యాలను, యాత్రా ప్రయాణాలను అభివృద్ధి చేయడానికి కృషి జరగాలని ఆయన అన్నారు.

గర్భ నిరోధానికి కొత్త వ్యాక్సిన్

న్యూఢిల్లీ, నవంబరు 10—అఖిల భారత వైద్యశాస్త్ర విషయాల సంస్థ అభివృద్ధిచేసిన కొత్త గర్భ నిరోధక వ్యాక్సిన్‌ను శ్రీలపై ప్రయోగించిన అయిదు విదేశాలనుంచి ప్రోత్సాహకరమైన ఫలితాలు వచ్చినట్టు వార్త లందాయి.

ఆ సంస్థ బయో కెమిస్ట్రీ విభాగం అధిపతి డాక్టర్ జి. పి. తల్వార్, విదేశాలలో ప్రయోగాలు చేసినవారు. తాను, తన సహచరులు చేసిన ప్రయోగాలలో పూర్తిగా సమానమైన ఫలితాలు వచ్చినట్టు తెలియజేశారని చెప్పారు.

ఆ ప్రయోగాలు ఇటీవల ఫిన్లండ్, స్విడన్, బ్రెజిల్, చిలీ, కాంటాడామి నికో దేశాలలో చేశారు. ఆ వ్యాక్సిన్‌ను ఉపయోగించి ప్రాస్స్, అమెరికాలు త్వరలో ప్రయోగాలు చేస్తాయి. ఇండియన్ కాలేజీ ఆఫ్ ఎల్జీ, అస్సోసియేషన్ ఇమ్యునాలజీ 10వ వార్షిక సభలో మొన్న ప్రసంగిస్తూ డాక్టర్ తల్వార్ ఆ విషయం చెప్పారు.

సాక్స్‌బే రాజీనామా లేఖ సమర్పణ

న్యూయార్క్, నవంబర్ 10—అమెరికాలో కొత్త అధ్యక్షుని ఎన్నిక దృష్ట్యా డీప్లేలోని అమెరికా రాయబారి పదవికి సాక్స్‌బే తన పదవికి రాజీనామా సమర్పించారు.

సాక్స్‌బే రిపబ్లికన్ పార్టీకి చెందిన వ్యక్తి. అమెరికా అధ్యక్ష పదవిలో మార్పు వచ్చినప్పుడల్లా కీలక దేశాలలోని అమెరికన్ రాయబారులు తమ రాజీనామాలను అధ్యక్షునికి సమర్పించడం పరిపాటి. దీని వల్ల వివిధ దేశాలలో తనకు తోచినవారిని రాయబారులుగా నియమించే స్వేచ్ఛ కొత్త అధ్యక్షునికి లభిస్తుంది.

ప్రస్తుతం వివిధ ప్రపంచ దేశాలలో 120మంది అమెరికన్ రాయబారులున్నారు. వీరిలో 45 మంది పోస్టు నియమించిన రాజకీయ వాదులే.

వరసగామూడుసమావేశాలకు గైరుహాజరైతే సభ్యత్వం రద్దు

—కాంగ్రెస్ కార్యకర్తలకు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కాకినాడ, నవంబరు 10— వరసగా మూడు సమావేశాలకు హాజరు కానట్టి సభ్యుల సభ్యత్వాన్ని రద్దుచేయడం జరగుతుందని ఇక్కడి తన వెంకటరావు భవనంలో జరిగిన సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలను ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. సుబ్బయ్య నిన్న హెచ్చరించారు. ఈ విషయంలో ఎంత హోదాగల వారినైనా మన్నించేదిలేదని ఆయన చెబుతూ పార్టీ కార్యకర్తలతోను, ప్రజలతోను సన్నిహిత సంబంధాలు కలిగి వుండవలసిందిగా కాసన సభ్యులకు విజ్ఞప్తి చేశారు. ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ, ఇరువది అంశాల కార్యక్రమాన్ని అధికారులు ఎలా అమలు జరుపుతున్నది, శాసన సభ్యులు కనిపెట్టి చూస్తుండవలసిన అన్నారు. దైనందిన సేవా కార్యక్రమాలను గురించి నెలనెలా నివేదికలను పంపించవలసిందిగా కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా కాంగ్రెస్‌కమిటీ తరఫున ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కాదేపల్లి సూర్యయ్యకు, ప్రధానకార్యదర్శి శ్రీ కొల్లి పావన వీరరాఘవరావు రవాణాశాఖమంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య, సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావులకు, రాయవరం సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ పట్టి కూటి సుబ్బారావుయ్య, శాసన సభ్యులు శ్రీ చెరకువాడ వెంకటరత్నం, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ ఎస్.పి. పి.టి.కె. సత్యనారాయణరావు, శాసన సభ్యులు శ్రీ పై. సూర్యనారాయణమూర్తి సూతన వస్త్రాలు సమర్పించారు.

శాసన మండలి సభ్యురాలు శ్రీమతి పై. సావిత్రీదేవి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ మునివ్వ ప్రభృతులు ప్రధాన అతిథులకు సత్కారం చేశారు.

సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు సభకు అధ్యక్షత వహిస్తూ ప్రధాన కార్యక్రమాన్ని జిల్లాలో సక్రమాలలా అమలుజరపవలసిందిగా కార్యకర్తలకు విజ్ఞప్తిచేశారు.

రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య ప్రసంగిస్తూ, ప్రజలందరు పాల్గొని, ప్రభుత్వంలో సహకరిస్తే ఇరువది అంశాల కార్యక్రమం పూర్తయినంత మేరగా అమలు జరుగుతుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మారవలసిందిగా మహిళలకు ఆయనవిజ్ఞప్తి చేశారు.

చాలా కాలంగా వ్యవసాయ ప్రధానమైన వున్న తూర్పుగోదావరి జిల్లాలో పరిశ్రమలను అభివృద్ధి చేయవలసిన అవసరతను ఆయన ఉద్ఘాటించారు. కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని చురుకుగా అమలు జరపవలసిన అవసరతను కూడా ఆయన ఉద్ఘాటించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పాచన వీరరాఘవరావు ప్రసంగిస్తూ ముఖ్య రాజకీయాలకు అతీతంగా, సమైక్యంగా వ్యవహరించవలసిందిగా కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకటసత్యనారాయణమూర్తి రాయల స్వాగతం చెప్పి, అతిథులను పరిచయం చేశారు. మరొక కార్యదర్శి శ్రీ ఎమ్. మూలారెడ్డి వందన సమర్పణ చేశారు.

నెల్లూరులో నాలుగులక్షల వ్యయంతో దుకాణాలకేంద్రం

మంత్రి శ్రీ సుబ్బారాయుడుచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, నవంబరు 10—గత 15 సంవత్సరాలనుంచి రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో సహేతుకమైన పన్నుల పద్ధతి లేని కారణంగా ఆస్తి పన్నును పెంచవలసిన అవసరత మునిసిపాలిటీలకు ఏర్పడిందని రాష్ట్ర మునిసిపాలిటీ వ్యవహారాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు చెప్పారు. పౌరులకు అవసరపు సౌకర్యాలు కల్పించనున్నందున పట్టణ అభివృద్ధిని దృష్టిలోపుంచుకొని ఈ అదనపు భారాన్ని భరించవలసిందిగా ఆయన పన్ను చెల్లింపుదారులకు విజ్ఞప్తి చేశారు. నెల్లూరుపట్



తాడేపల్లిగూడెంలో తుపాను వల్ల ఒకని మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, నవంబర్ 10 — ఇటీవల సంభవించిన తుపాను వల్ల తాడేపల్లిగూడెం తాలూకాలో ఒక ఇల్లుకూలి నలమాటి లక్ష్మణస్వామి అనే వ్యక్తి మృతి చెందాడని, మరి ఒకరు గాయపడ్డారని తహసీల్దార్ శ్రీ మహమ్మద్ మీరాషరీఫ్ పత్రికల వారికి తెలియజేశారు. వందలాది జరిగిన నష్టాల వివరాలు సేకరిస్తున్నారని, సమగ్ర నివేదికకై ఎదురు చూస్తున్నట్టు ఆయన చెప్పారు.